RNI:TS-28-0030298

తెలంగాణ డైలీ న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 269 ఆదివారం, అక్టోబర్ 18, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

తెలంగాణలో భూసమగ్ర సర్వేపై మంత్రి పొంగులేటి సమీక్ష..

పీలు కీలక ఆదేశాలు జారీ



హైదరాబాద్, అక్టోబర్ 17:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ సర్వేపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్న తాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ మేర కు భూ రీసర్వేలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. సర్వేకు ముందు భూ యజమానులకు నోటీసులు ఇవ్వా లని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు భూము లు, గ్రామకంఠాల హద్దులపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. 'రాష్ట్రవ్యాప్త ంగా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించే లక్ష్యంతో ప్రభుత్వం సమగ్ర సర్వేను చేపట్టింది. మూడు దశల్లో ఈ భూసర్వే కొనసాగుతుంది. వచ్చే నెలాఖరులోగా తొలిదశ సర్వే పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తున్నాం. తొలి దశలో భాగంగా ఇప్పటికే 2,720 గ్రామా ల్లో భూ రీసర్వే పూర్తి అయింది. సర్వేలో భాగం గా ప్రతి భూకమతానికి కచ్చితమైన హద్దులు నిర్ణయిస్తున్నాం. అనంతరం ప్రతి సర్వేనెంబర్‌కు ప్రత్యేక భూదార్ ఐడీని కేటాయిస్తున్నాం. ఆధునిక సాంకేతికతతో భూముల కొలతలు తీసుకుని డిజిటల్ రూపంలో వివరాలను భద్రపర ుస్తున్నాం. ఈ వివరాలన్నింటినీ భూ భారతి పోర్టల్‌లో నమోదు చేస్తున్నాం. ఈ మేరకు భూయజమా నులకు ఏవైనా అభ్యం తరాలు ఉంటే స్వీకరిస్తాం. పాలేరు నియోజ కవర్గంలో త్వరలో భూదార్ పట్టాల పంపిణీ చేస్తాం. కాగా, నేలకొండపల్లి మండలం కొంగరలో 665 ఎకరాల్లో వందశాతం రీసర్వే పూర్తి అయింది' అని మంత్రి పేర్కొన్నారు.

నీరు, విద్యుత్ పొదుపుపై ప్రజల్లో అవగాహన కల్పించండి

●నీటిని, విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని భట్టి విక్రమార్క సూచించారు.

●హైదరాబాద్‌లో బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ అవార్డులను ఆయన ప్రదానం చేశారు.

●నీరు, విద్యుత్ పొదుపుపై అవగాహన కల్పించండి



హైదరాబాద్, అక్టోబరు 17 :

నీరు, విద్యుత్ పొదుపుపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేలా యువకళాకారులు పనిచేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శిల్పకళా వేదికలో నిర్వహించిన 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్' అవార్డుల ప్రదానోత్సవం కనులపండువగా సాగింది. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో నీరు, విద్యుత్ ను పొదుపుగా వాడు కోవాలని పిలుపునిచ్చారు.ఎల్‌నినో ప్రభావంతో అక్టోబర్‌లోనే మునుపెన్నడూలేనంత విద్యుత్ డిమాండ్ పెరిగిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈ మేరకు తెలుగు సినీ పరిశ్రమ ప్రముఖులు, సోషల్ మీడియా ఇన్ ఫ్యూయెన్సర్లు ముందుకొచ్చి నీరు, విద్యుత్ పొదుపుపై ప్రజల్లో అవగాహన పెంచాలని కోరారు. ఎఫ్‌డీసీ ఆధ్వర్యంలో శిల్పకళా వేదికలో నిర్వహించిన 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్' అవార్డుల ప్రదానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఫిల్మ్ మేకర్స్ పోటీల్లో లఘు చిత్రాలు, ప్రభుత్వ పథకాలపై రూపొందించిన పాటల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి నగదు ప్రోత్సాహంతో పాటు మెమెంటోతో సత్కరించారు. సీఎం పిలుపు మేరకు స్పందించిన యువ కథానాయకుడు విజయ్ దేవరకొండకు భట్టివిక్రమార్క అభినందనలు తెలిపారు."అక్టోబర్, నవంబర్‌లోనే ఇలాంటి పరిస్థితి ఉంటే వేసవిలో ఎంత పీక్‌కు వెళుతుందో తెలియదు. చలికాలంలోనే ఎండాకాలం చూస్తున్నాం. 10 వేల మెగావాట్ల విద్యుత్ డిమాండ్ నుంచి 20 వేల మెగావాట్లు దాటిపోయింది. ఇలాంటి పరిస్థితి రాష్ట్ర చరిత్రలో ఇంతకు ముందెన్నడూ తలెత్తలేదు. భవిష్యత్?లో ఇంకా ఎలా పెరుగుతుందో కూడా తెలియదు. అందువల్ల విద్యుత్, నీరును పొదుపుగా వాడుకోండి. ఉన్న నీటిని సంరక్షించేందుకు మార్గాలను చెప్పాలని యంగ్ ఫిల్మ్?మేకర్స్?ను కోరుతున్నాం

'బీజేపీ డైవర్షన్ పాలిటిక్స్‌కు అలవాటు పడింది



హైదరాబాద్ :హైదరాబాద్, అక్టోబర్ 17: బీజేపీ డైవర్షన్ పాలిటిక్స్‌కు అలవాటు పడిందని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. (శనివారం) మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. బీజేపీ విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్న ప్రతిసారీ విదేశీ శక్తులను తెరపైకి తెస్తోందని మండిపడ్డారు. చైనా భూ ఆక్రమణపై మాట్లాడే దమ్ము మోదీకి లేదన్నారు. రోహింగ్యాల పేరుతో దేశ ప్రజల ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపించారు. దొరికితే దొంగ అన్నట్లుంది బీజేపీ తీరు అంటూ మండిపడ్డారు. ఈడీ దాడులు కేవలం ప్రతిపక్ష పార్టీ నేతలపైనే ఎందుకు జరుగుతున్నాయని ప్రశ్నించారు. ఎన్నిక ప్రక్రియ నిబంధనలను చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఎందుకు మార్చారని, కమిటీలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌ను ఎందుకు తొలగిం చారని పీసీసీ చీఫ్ నిలదీశారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా జ్ఞానేష్ కుమార్ ఎన్నికైన రోజే ప్రమాదాన్ని గురించి రాహుల్ గాంధీ హెచ్చరిం చారని గుర్తుచేశారు. 'మీరు ప్రజల మద్దతుతో గెలవలేరు.. అందుకే ఓటు దొంగతనానికి పాల్పడ్డారు' అంటూ బీజేపీపై విరుచుకుపడ్డారు. పెద్ద రాష్ట్రాలలో ఓట్ల దొంగతనం ఎక్కువగా జరుగుతోందని అన్నారు.గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో సీపీఎం మద్దతు ఇస్తుందని ఆశిస్తున్నామని మహేశ్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్‌తో సీపీఎం కలసి పనిచేస్తోందని చెప్పారు. నేటి సీపీఎం పోలిట్‌బ్యూరో మీటింగ్ తర్వాత వారి నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటిస్తారన్నారు. ఇండియా కూటమిలోని అన్ని పార్టీల మద్దతు కూడగడతామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

హన్మకొండలో ఐటీ టవర్స్



హనుమకొండ:ఫిట్‌నెస్‌పై అవగాహన కల్పిం చడంతో పాటు మత్తుకు దూరంగా ఉండాలని పిలుపునిస్తూ హనుమకొండలో నిర్వహించిన మారథాన్‌లో ఓరుగల్లు ప్రజలు వేల సంఖ్యలో పాల్గొన్నారు. నాయిని విశాల్ ట్రస్ట్ చైర్మన్ మీూా నాయిని రాజేందర్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన ఈ మారథాన్‌లో మంత్రి శ్రీధర్ బాబు, పలువురు మీూాలు, ముఖ్యనేతలు పా ల్గొన్నారు. యువతతో కలిసి రన్నింగ్‌లో పాల్గొ న్న మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు.. బాలస ముద్రంలో ఓ టీస్టాల్ వద్ద ఆగి సరదాగా గడిపారు. టీ తాగుతూ సెల్ఫీలు దిగి సండి చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఓరుగల్లు ప్రజలకు శుభవార్త తెలిపారు. త్వరలో హనుమకొండలో ×ు టవర్స్ నిర్మిస్తామని ప్రకటించారు.హనుమకొండ హాఫ్ మారథాన్ రన్‌తో సందడిగా మారింది. హయగ్రీవచారి మైదానం నుండి 5 కి.మీ, 10 కి.మీ, 21 కి.మీ మారథాన్ రన్ నిర్వహించారు. వరంగల్ పచ్చిమ మీూా నాయిని రాజేందర్ రెడ్డి తన తనయుడు విశాల్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన నాయిని విశాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్య క్రమాన్ని నిర్వహించారు. మారథాన్ లో వేలాదిమంది యువత, విద్యావంతులు, ఉద్యోగులు, వైద్యులు, క్రీడాకారులు, వికలాంగులు కూడా పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై

ఉక్కుపాదం



హైదరాబాద్, అక్టోబరు 17 : మాదక ద్రవ్యాల నిరోధానికి ఎన్నో చర్యలు తీసుకున్నామని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వ్యాఖ్యానించా రు. మాదక ద్రవ్యాలపై ఉక్కు పాదం మోపు తున్నామని పేర్కొన్నారు. 2029 డిసెంబర్ 31వ తేదీలోగా డ్రగ్స్ రహిత దేశంగా మార్చా లని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. అందుకోసం ఎన్నో కార్య క్రమా లు, వ్యూహాలను మనం చూడ బోతు న్నామని తెలిపారు. డ్రగ్స్ హానికరమని.. ఇవి దేశవ్యా ప్తంగా విస్తరిస్తున్నాయని పేర్కొ న్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని యువ తకు డీజీపీ పిలుపునిచ్చారు. రాష్ట్రీయ ఏక్తా దివస్--2026 సందర్భంగా (శనివారం) ఈగల్ ఫోర్స్ ఆధ్వర్య ంలో జాతీయ మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహిం చారు. తెలంగాణలో మాదకద్రవ్యాల నిర్మూలన, డ్రగ్స్‌పై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీజీపీ సీవీ ఆనంద్ హాజరై, ప్రసంగించారు. ఆరు రోజుల క్రితం వివిధ రాష్ట్రాల్లో ఈ ర్యాలీ ప్రారంభమైందని వెల్లడించారు. ఈ ర్యాలీలో ఐదు రాష్ట్రాల వారు పాల్గొన్నారని అన్నారు.


78వ ఐపీఎస్ అధికారుల పాసింగ్ అవుట్ పరేడ్.

హైదరాబాద్:హైదరాబాద్, అక్టోబర్ 17: నగరంలో 78వ ఐపీఎస్ అధికారుల పాసింగ్ అవుట్ పరేడ్ ముగిసింది. పరేడ్‌కు పంజాబ్ క్యాడర్ ఐపీఎస్ ట్రైనీ అధికారి గౌరవ్ ఉప్పల్ నాయకత్వం వహించారు. 78వ బ్యాచ్ ఐపీఎస్ ట్రైనింగ్‌లో ఓవరాల్ టాపర్‌గా గౌరవ్ ఉప్పల్ నిలిచారు. ప్లాటూన్ వన్ కమాండర్‌గా తమిళనాడు కేడర్ ఐపీఎస్ ట్రైనీ శివ చంద్రన్ నాయకత్వం వహించారు. రెండో ప్లాటూన్ కమాండర్‌గా తమిళనాడు కేడర్ ట్రైనీ ఐపీఎస్ కవిన్ మోజీ, మూడో ప్లాటూన్ కమాండర్‌గా రాజస్థాన్ క్యాడర్ ట్రైనీ ఐపీఎస్ తేజస్వి దేశ్ పాండే నాయకత్వం వహించారు.నాలుగో ప్లాటూన్ కమాండర్‌గా రాయల్ భూటాన్ పోలీస్‌కు చెందిన లేక్ జిన్ పెల్డెన్ లామో, ప్లాటూన్ ఐదుకు గుజరాత్ క్యాడర్‌కు చెందిన ట్రైనీ ఐపీఎస్ కుహూ గార్గ్, ఆరో ప్లాటూన్‌కు ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు చెందిన ముకుంద సింగ్ నాయకత్వం వహించారు. మౌంటెడ్ ప్లాటూన్‌కు కేరళ క్యాడర్ ట్రైనీ ఐపీఎస్ రిషబ్ భట్ నాయకత్వం వహించారు. ట్రైనింగ్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఐపీఎస్ ప్రొబేషనర్లకు కేంద్ర హోం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్.. కప్పులు, ట్రోఫీలను ప్రదానం చేశారు. ఉత్తమ అవుట్‌డోర్ ప్రొబేషనర్‌గా కుహూ గార్గ్‌కు ఐపీఎస్ అసోసియేషన్ స్వోర్డ్ ఆఫ్ ఆనర్ కప్ అందజేశారు.అవుట్‌డోర్ సబ్జెక్టుల్లో ప్రావీణ్యతకు బీఎస్ఎఫ్ ట్రోఫీని లెక్జిన్ పెల్డెన్ లామో అందుకున్నారు. ఈక్వివేషన్‌లో ప్రతిభకు గాను రిషబ్ భట్‌కు టోంక్ కప్



దక్కింది. పోలీస్ సైన్సెస్‌లో ప్రతిభకు గాను శివచంద్రన్‌కు ఎన్ఎఫ్ఎస్‌యూ ట్రోఫీ, న్యాయశాస్త్రంలో ప్రతిభకు ఆరుషి శర్మికు మణిపూర్ కప్ ఫర్ లాను అందజేశారు. అంతేకాకుండా కంప్యూటర్ అధ్యయనాల్లో ప్రతిభ కనబరిచిన శివచంద్రన్‌కు ఎన్‌సీఆర్‌బీ ట్రోఫీ వరించింది. ఫేజ్ వన్‌లో ఉత్తమ విదేశీ ప్రొబేషనర్‌గా డైరెక్టర్ ట్రోఫీని లెక్జిన్ పెల్డెన్ లామో అందుకోగా.. ఫేజ్ వన్‌లో ఉత్తమ ప్రొబేషనర్‌గా గౌరవ్ ఉప్పల్‌కు.. డైరెక్టర్ ట్రోఫీని అందజేశారు.

నవరాత్రి వేడుకల్లో సినిమా పాటలకు డ్యాన్స్ చేస్తే కఠిన చర్యలు



నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రజలు సినిమా పాటలకు డ్యాన్సులు చేస్తే తక్షణ చర్యలు తీసుకోవాలని మద్రాస్? హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు తమిళనాడు పోలీ సులకు ఆదేశాలు జారీ చేసింది. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సినిమా పాటలకు నృత్యాలు చేయడంపై మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ వ్యవహారంపై విచారణ చేపట్టిన న్యాయస్థానం, ఉత్సవాల నిర్వహణకు పోలీసులు విధించిన నిబంధనలు ఉల్లంఘిం చినట్లు గుర్తిస్తే తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

తెలంగాణ నీళ్లను తరలించే కుట్ర చంద్రబాబు ప్లాన్‌కు

రేవంత్ సహకారం

హైదరాబాద్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రా వు తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్ర ప్రయోజ నాలను దెబ్బతీస్తూ తెలంగాణ సమాజానికి తీరని ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల్లో నీళ్లు లేకుం డా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఎల్‌నినో పేరుతో ప్రభుత్వం చేతులెత్తేస్తోందని మండిపడ్డారు. అత్యంత కీలకమైన సాగునీటి విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహ రించడం ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వమే కారణమని ఆరోపిం చారు.దేవాదుల ప్రాజెక్టులో 10 మోటార్లు అం దుబాటులో ఉన్నప్పటికీ మూడు మాత్రమే నడిపిస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు. తాము అభ్యంతరాలు వ్యక్తం చేసిన తర్వాతే ప్రభుత్వం స్పందించిందని అన్నారు. తెలం గాణతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో తక్కువ వర్షపా తం నమోదైనా అక్కడ కరవు పరిస్థితులు,



పంటల సాగుకు విరామం ప్రకటించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. తెలంగాణలో మాత్రం రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమ ర్శించారు.గోదావరి జలాలను ఇతర ప్రాం తాలకు తరలించేందుకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. గోదావరి-కావేరి అనుసంధానం పేరుతో తెలంగాణ నీటిని తరలించే ప్రతిపాద నలకు రేవంత్‌రెడ్డి సహకరిస్తున్నారని విమర్శిం చారు. గోదావరి-బనకచర్ల, గోదావరి-నల్లమల సాగర్ ప్రతిపాదనలు ముందుకు సాగలేదని, గోదావరి-కావేరి అనుసంధానం పేరుతో కొత్త ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.

రాంరెడ్డిపల్లిలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు.

- భక్తిశ్రద్ధలతో అమ్మవారి పల్లకి సేవ, బోనాల సమర్పణ



కుల్కచర్ల, అక్టోబర్ 18(తెలంగాణ డైలీ న్యూస్) :
వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం రాంరెడ్డిపల్లి గ్రామంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాలలో భాగంగా శుక్రవారం గ్రామంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామానికి చెందిన మోలగారి శాంతిప్రియ -- దామోదర్ రెడ్డి, దంపతుల ఆధ్వర్యంలో ఈ విశేష పూజలు జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామస్థ లందరూ కలిసి అమ్మవారి పల్లకి సేవను వైభవంగా నిర్వహించారు. పల్లకి సేవ ఊరేగింపు గ్రామంలోని వీధుల గుండా కోలాహలంగా సాగింది. అమ్మవారి ఊరేగింపుతో పాటు మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. అలాగే పోతురాజుల సాంస్కృతిక కార్యక్రమాలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. ఈ వేడుకలు గ్రామంలో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

- అమ్మవారి ఆశీస్సులతోనే గ్రామ అభివృద్ధి: దామోదర్ రెడ్డి

ఈ పూజా కార్యక్రమాల అనంతరం నిర్వాహకులు మోలగారి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ.. "అమ్మవారి దయ, ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, గ్రామం సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకున్నట్లు" తెలిపారు. భక్తులందరి సహకారంతోనే నవరాత్రి ఉత్సవాలను ఇంత ఘనంగా నిర్వహించగలి గామని ఆయన పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో మోకారలాబాద్ విజేందర్ రెడ్డి, జింకల యాదయ్య, శేరి రాంరెడ్డి, అనేమోని గోపాల్, వడ్డే యాదయ్య, కుమ్మరి రమేష్, బంగారి రాఘవేందర్, నరేష్, నర్సిములు, జంగయ్య, బోయిని శ్రీనివాస్ తదితరులతో పాటు గ్రామ ప్రజలు, మహిళా భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ జలాల పరిరక్షణకే బోరు బావుల పునరుజ్జీవన పనులు



దోమ, అక్టోబర్ 18 (తెలంగాణ డైలీ న్యూస్) : వాతావరణంలో వస్తున్న మార్పుల వల్ల సంభవించే నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని దాదాపూర్ గ్రామంలో తాగునీటి బోరు బావుల పునరుజ్జీవన (వాటర్ రీచార్జ్) పనులను శనివారం నాడు ప్రారంభించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి సమక్షంలో ఉపాధి హామీ సాంకేతిక సహాయకులు నారాయణ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా ప్రారంభించారు. ?ఈ సందర్భంగా సాంకేతిక సహాయకులు నారాయణ రెడ్డి మాట్లాడుతూ... వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రత్యేక పథకంలో భాగంగా గ్రామంలోని తాగునీటి బోర్ల వద్ద ఈ పునరుజ్జీవన ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చేతిపంపులు, మోటార్ల వద్ద వాడి వృథాగా పారే నీరంతా ఈ ప్లాంట్ల ద్వారా ఒకే చోట నిల్వ అయ్యేలా ఏర్పాటు చేస్తారు. ?భూమిలోకి నీటి ఇంకుడు: ఆ నీరు మళ్లీ భూమి పొరల్లోకి ఇంకడం వల్ల భూగర్భ జలమట్టం పెరుగుతుంది. ఈ పద్ధతి ద్వారా బోరు బావుల్లో నీరు త్వరగా ఎండిపోకుండా నిరంతరం తాగునీరు అందుబాటులో ఉంటుంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణవేణి, పంచాయతీ కార్యదర్శి మొగులయ్య, క్షేత్ర సహాయకులు కె. మొగులయ్య, ఉప సర్పంచ్ సంతోష్‌లతో పాటు వార్డు సభ్యులు ఇలియాస్, కాశయ్య మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలి...

- ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ డిమాండ్:



షాద్ నగర్, అక్టోబర్ 18(తెలంగాణ డైలీ న్యూస్):
దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య మూలాలను దెబ్బతీసే విధంగా కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితులు తీవ్రంగా డిమాండ్ చేశాయి. ఓటరు జాబితాల్లో జరుగుతున్న అక్రమాలపై వస్తున్న తీవ్ర ఆరోపణలపై సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని, బాధ్యులైన ప్రధాన ఎన్నికల కమిషనర్ పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ డిమాండ్లతో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితుల ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో భారీ నిరసన ర్యాలీ నిర్వహించి, రాజ్ భవన్ ముట్టడికియత్నించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు ఆకాష్ నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు. రాజ్ భవన్ ముట్టడి సందర్భంగా పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య తీవ్ర తోపులాట చోటుచేసుకుంది. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థి, యువజన నాయకులను పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేసి దబీర్‌పురా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాజ్యాంగం పౌరులకు ప్రసాదించిన ఓటు హక్కును, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం శాంతియుతంగా పోరాడుతున్న విద్యార్థులు, యువతపై పోలీసులు అణచివేత ధోరణి అవలంబించడం దుర్మార్గమని తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య పరిరక్షణే మా లక్ష్యమని పేర్కొంటూ, కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ అప్రజాస్వామిక విధానాలను విరమించు కోవాలని హెచ్చరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తిగా రద్దు చేసే వరకు తమ పోరాటం ఆగదని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని గట్టిగా హెచ్చరించారు.

శ్రీ మైసమ్మ దేవత ఆలయంలో ఘనంగా చండీ హోమం

- పోటెత్తిన ఆయా గ్రామాల ప్రజలు, భక్తులు



నవాబుపేట, అక్టోబర్ 18(తెలంగాణ డైలీ న్యూస్)
మహబూబ్ నగర్ జిల్లా నవాబ్ పేట మండలం మండలంలోని ప్రముఖ శ్రీ శ్రీ మైసమ్మ దేవత ఆలయంలో శుక్రవారం ప్రత్యేక చండీ హోమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛారణల నడుమ హోమగుండంలో అగ్నిప్రతిష్ఠాపన చేసి, శాస్త్రోక్తంగా పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో విలసిల్లాలని, పంటలు సమృద్ధిగా పండాలని ఈ సందర్భంగా అమ్మవారిని భక్తులు వేడుకున్నారు. చండీ హోమంలో దంపతులు పెద్ద సంఖ్యలో సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. పూజా కార్యక్రమాల సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల తోరణాలు, బంతిపూలతో అత్యంత శోభాయమానంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్యాంసుందర్, గ్రామ ఉపసర్పంచ్ అంబేద్కర్ - లక్ష్మి స్పందన దంపతులు, తానేం రాజు, ఆల నారాయణ రెడ్డి, పాశం గోపాల్, పాశం కృష్ణయ్య, దండు యాదయ్య, బక్క బాలయ్య, గిల్లిగాని చెన్నయ్య, ధర్పల్లి ఆంజనేయులు, బోయగారి మల్లేష్, బోప్పటి రవి, దరిపల్లి ఆంజనేయులు, హరీష్, మురగని రాజులతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. హోమ కార్యక్రమం అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.

పెండింగ్ కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి

- చెంగోముల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా





పూడూర్,అక్టోబర్ 18(తెలంగాణ డైలీ న్యూస్) :
వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా శనివారం చెంగోముల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ నిర్వహణ, పోలీస్ సిబ్బంది విధులు, కేసుల దర్యాప్తు పురోగతి, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను సమీక్షించారు. సందర్శనలో భాగంగా స్టేషన్ పరిసరాలు, లాక్‌అప్, రైటర్స్ రూమ్‌తో పాటు వివిధ విభాగాలను పరిశీలించారు. పారిశుధ్యం, క్రమశిక్షణ, రికార్డుల నిర్వహణ, విధుల నిర్వహణలో నిర్దేశిత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులను ఆదేశించారు. వివిధ రికార్డులు, పెండింగ్ కేసుల ఫైళ్లు, దర్యాప్తు పురోగతిని పరిశీలించిన అనంతరం, అంతర్‌రాష్ట్ర నేర విచారణ వ్యవస్థ, నేరాలు-నేరస్థుల ట్రాకింగ్ నెట్‌వర్క్ వ్యవస్థలలో కేసుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. డేటా నమోదులో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని హెచ్చరించారు. పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, దర్యాప్తు వేగవంతం చేస్తూ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు.మత్తుపదార్థాల కేసుల దర్యాప్తు, నిందితుల వివరాల నమోదు, సాక్ష్యాధారాల సేకరణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. రోడ్డు ప్రమాదాలకు గల కారణాలను విశ్లేషిస్తూ బాధితులకు సకాలంలో న్యాయం జరిగేలా చూడాలని, ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలను బాధ్యతాయుతంగా స్వీకరించి చట్టప్రకారం పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. పారదర్శకత, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, కేసుల త్వరిత పరిష్కారం, సమర్థవంతమైన సేవలు అందించడమే ప్రధాన లక్ష్యాలుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరిగి సీఐ కొండల్ రెడ్డి, చెంగోముల్ ఎస్ఐ భరత్ కుమార్ రెడ్డి, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అధ్వాన్నంగా యన్మగండ్ల - మల్రెడ్డిపల్లి రహదారి

- ప్రభుత్వాలు మారినా మారని రోడ్ల దుస్థితి..
- ప్రమాదాల బారిన పడుతున్న ప్రజలు



నవాబుపేట, అక్టోబర్ 18 (తెలంగాణ డైలీ న్యూస్): మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మండలం యన్మగండ్ల గ్రామం నుండి కారూర్, మల్రెడ్డిపల్లి, రుక్కంపల్లి మరియు చెన్నారెడ్డిపల్లి గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా అధ్వాన్నంగా తయారైంది. ఏళ్లు గడుస్తున్నా, ప్రభుత్వాలు మరియు పాలకులు మారుతున్నా ఈ రహదారి మాత్రం మరమ్మతులకు నోచుకోవడం లేదని స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ?ఈ రహదారిపై తారు పూర్తిగా లేచిపోయి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. వర్షం కురిస్తే ఆ గుంతల్లో నీరు నిలిచి రోడ్డంతా బురదమయంగా మారుతోంది. ఫలితంగా రాత్రి వేళల్లో ప్రయాణించే వాహనదారులు, ద్విచక్ర వాహనదారులు తరచూ గుంతల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారు.మరీ ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ఆసుపత్రికి వెళ్లాలన్నా, విద్యార్థులు స్కూళ్లకు వెళ్లాలన్నా, రైతులు తమ పంటలను మార్కెట్‌కు తీసుకెళ్లాలన్నా నరకయాతన అనుభవిస్తున్నారు. రోడ్డు పరిస్థితి దారుణంగా ఉండటంతో అత్యవసర సమయంలో '108' అంబులెన్స్ కూడా ఈ రోడ్డుపై రావడానికి జంకుతోందని, దీనివల్ల ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి ఈ రహదారి గుంతలను పూడ్చి, నూతన బీటీ రోడ్డు నిర్మించి తమ రవాణా కష్టాలను తీర్చాలని యన్మగండ్ల, మల్రెడ్డిపల్లి, రుక్కంపల్లి, చెన్నారెడ్డిపల్లి గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఆర్థోపెడిక్ ట్రామాలో సరికొత్త పరిణామాలు - కిమ్స్ నిపుణులతో ఓటీఎస్ 2026 సదస్సు



హైదరాబాద్, అక్టోబర్ 17:: రోడ్డు ప్రమాదాలు, ఎత్తు నుంచి పడిపోవడం వంటి ఘటనల్లో సంభవించే ఎముకల విరుగుళ్లు, సంక్లిష్ట కీళ్ల గాయాలకు మెరుగైన చికిత్స అందించడంలో ఆధునిక సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోంది. ఈ నేపథ్యంలో ఆర్థోపెడిక్ ట్రామా వైద్యరంగంలో వస్తున్న నూతన పరిణామాలు, అధునాతన శస్త్రచికిత్స పద్ధతులు, రోబోటిక్ సాంకేతికతపై చర్చించేందుకు హైదరాబాద్ వేదికగా కిమ్స్ ఆధ్వర్యంలో ఆర్థోపెడిక్ ట్రామా సమ్మిట్ 2026 అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నారు. ఈ సదస్సులో 1,000 మందికి పైగా ప్రతినిధులు, 120 మంది వైద్య నిపుణులు పాల్గొన్నారు.పలు ఎముకలు విరగడం వైద్యులకు సవాలురోడ్డు ప్రవదాలు, ఇతర తీవ్ర గాయాల కారణంగా ఎముకలు విరగడం, కీళ్లకు నష్టం కలగడం, కటిభాగంలోని ఎముకలకు గాయాలు కావడం, ఒకేసారి పలు ఎముకలు విరగడం వంటి సమస్యలకు చికిత్స అందించడం వైద్యులకు సవాలుగా మారుతోందని నిర్వహణ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ కాశా పేర్కొన్నారు. ఇలాంటి సందర్భాల్లో సరైన వైద్య నిర్ణయాలు తీసుకోవడంతో పాటు అధునాతన శస్త్రచికిత్స నైపుణ్యాలు, ఆధునిక ఇమేజింగ్ సాంకేతికత, నావిగేషన్ వ్యవస్థలు, రోబోటిక్ పరిజ్ఞానం అవసరమవుతాయని చెప్పారు. తాజా వైద్య విధానాలపై నిరంతర శిక్షణ పొందడం ద్వారా చికిత్సా ప్రమాణాలను మెరుగుపరచవచ్చనే లక్ష్యంతో ఈ సదస్సును నిర్వహిస్తున్నామని తెలిపారు.సాంప్రదాయ ఆర్థోపెడిక్ ట్రామా చికిత్సా విధానాలకు, ఆధునిక సాంకేతికతతో అభివృద్ధి చెందుతున్న చికిత్సా పద్ధతులకు మధ్య సమన్వయం పెంపొందించడమే ఈ సదస్సు ప్రధాన ఉద్దేశమన్నారు. వైద్యులు తమ అనుభవాలను పంచుకోవడం, సంక్లిష్ట కేసులపై చర్చించడం, కొత్త చికిత్సా విధానాలను నేర్చుకోవడం ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రోత్సహించనున్నారని అన్నారు.ఆర్థోపెడిక్ సదస్సులో యంగ్?, ప్రాక్టీసింగ్ సర్జన్స్? ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. దేశవ్యాప్తంగా 120 మంది, నలుగురు అంతర్జాతీయ వైద్య నిపుణులు ఆర్థోపెడిక్ ట్రామాలో అత్యాధునిక శస్త్ర చికిత్స విధానాలు, ఎముకల విరుగుళ్లపై నూతన విధానాలు వివరించడం జరిగింది. క్లిష్టమైన పరిస్థితుల్లో రోబోటిక్ సాంకేతికతతో శస్త్ర చికిత్సలు ఎలా చేయవచ్చో వివరించడం జరిగింది – డాక్టర్ శ్రీనివాస్ కాశా, అధ్యక్షులనాలుగు దేశాల నుంచి నిపుణులుఈ సదస్సులో బ్రిటన్, ఇజ్రాయెల్, థాయ్‌లాండ్, దక్షిణ కొరియా దేశాలకు చెందిన నలుగురు అంతర్జాతీయ వైద్య నిపుణులతో పాటు దేశంలోని 75 మందికి పైగా ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు పాల్గొన్నారు. ప్రీ-కాన్ఫరెన్స్ డ్రై ల్యాబ్‌లు, నిపుణుల చర్చలు, బ్రేక్‌ఫాస్ట్ సెషన్లు, చర్చా కార్యక్రమాలు, కేసుల ఆధారంగా వైద్య విశ్లేషణలు, సంక్లిష్ట ఎముకల విరుగుళ్ల చికిత్సకు సంబంధించిన ప్రదర్శనలు నిర్వహించారు.ఓటీఎస్-2026లో భాగంగా ట్రామా రోబోటిక్ వ్యవస్థల పనితీరును ప్రత్యక్షంగా ప్రదర్శించారు. ఆర్థోపెడిక్ ట్రామా శస్త్రచికిత్సల్లో ఈ సాంకేతికతను ఎలా వినియోగించవచ్చు? దాని వల్ల కలిగే ప్రయోజనాలు, పరిమితులు ఏమిటి? వంటి అంశాలపై వైద్యులకు అవగాహన కల్పించారు. కొత్త సాంకేతికతలను వైద్య విధానాల్లోకి తీసుకురావడంతో పాటు వాటిని శాస్త్రీయంగా విశ్లేషించి, రోగుల అవసరాలకు అనుగుణంగా వినియోగించడంపై దృష్టి సారించారు.భారత త్రోపెడిక్ వైద్యరంగంలో విశేష సేవలందించిన ముంబయికి చెందిన సీనియర్ వైద్యుడు డాక్టర్ డి.డి. తన్నాను ఈ సదస్సులో గౌరవించారు. ముఖ్యంగా ఆర్థోపెడిక్ ట్రామా విభాగంలో ఆయన అందించిన సేవలు, వైద్యులకు చేసిన మార్గదర్శనం, తదుపరి తరాల వైద్యుల అభివృద్ధికి చేసిన కృషిని గుర్తిస్తూ ఈ గౌరవం అందించారు. సదస్సులో భాగంగా ఏఓ ట్రామా ఆసియా పసిఫిక్ చైర్ డాక్టర్ మందీప్ ధిల్లాన్ ప్రత్యేక ఉపన్యాసం ఇచ్చారు.
మెరుగైన చికిత్సే లక్ష్యంమూడు రోజులు 'ఆర్థోపెడిక్ ట్రామా' అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్న ఈ సదస్సు ద్వారా వైద్య నిపుణులు, శస్త్రచికిత్స వైద్యులు, విద్యావేత్తలు, యువ వైద్యుల మధ్య విజ్ఞాన మార్పిడి, అంతర్జాతీయ సహకారం పెంపొందించాలని నిర్వాహకులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆధారాలతో కూడిన వైద్య విధానాలను ప్రోత్సహించడం, శస్త్రచికిత్స నైపుణ్యాలను మెరుగుపరచడం, సంక్లిష్ట కండరాలు ఎముకల గాయాలకు గురైన రోగులకు మెరుగైన చికిత్స అందించే దిశగా ఈ సదస్సు ఉపయోగపడనుంది. ఈ సదస్సుకు నిర్వహణ అధ్యక్షులుగా డాక్టర్ శ్రీనివాస్ కాశా, డాక్టర్ అశోక్ గవాస్కర్, డాక్టర్ ప్రణవ్ షా, డాక్టర్ అతుల్ పాటిల్, డాక్టర్ ప్రదీప్ నేమాడే, డాక్టర్ అభయ్ ఎల్హెన్స్, డాక్టర్ అశోక్ రాజు జి. వ్యవహరించారు.

నూతన రోడ్డు నిర్మాణంతోనే ప్రమాదాలకు అడ్డుకట్ట..

- ప్రమాదకర మలుపులతో తరచూ ప్రమాదాలే
- ప్లై వుడ్ కంపెనీ మీదుగా రోడ్డు నిర్మాణానికి కృషి చేయాలి..
- లొంక హనుమాన్ దేవాలయం వరకు బీటీ రోడ్డు నిర్మించాలి..
- జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు బోయిని రాములు

పరిగి, అక్టోబర్ 18 (తెలంగాణ డైలీ న్యూస్) :
ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని, ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరిన సర్పంచ్ బోయిని రాములు, వికారాబాద్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పరిగి మండలం మాదారం గ్రామం మంచన్ పల్లి బీటీ రోడ్డు నుండి ప్లైవుడ్ కంపెనీ మీదుగా రెండు కిలోమీటర్ల మేర బీజాపూర్ హైవే వరకు నూతన బీటీ రోడ్డును నిర్మించాలని వికారాబాద్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు, మాదారం గ్రామ సర్పంచ్ బోయిని రాములు ప్రభుత్వాన్ని కోరారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పలు కీలక డిమాండ్లను లేవనెత్తారు. మాదారం గ్రామం నుండి రంగాపూర్ మీదుగా పరిగి వెళ్లాలంటే ప్రస్తుతం ఉన్న రోడ్డుపై అత్యంత ప్రమాదకరమైన మలుపులు ఉన్నాయి. దీనివల్ల నిత్యం వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతూ, తరచూ రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఎంతోమంది ప్రాణాలు ముప్పు లో పడుతున్నారని సర్పంచుల సంఘం అధ్యక్షులు బోయిని రా ములు తెలిపారు. ఈ ప్రమాదాలను అరికట్టడానికి ప్రత్యామ్నాయ మార్గమే సరైన పరిష్కారమని ఆయన పేర్కొన్నారు.



- అనేక గ్రామాలకు సులువైన మార్గం...

ప్లైవుడ్ కంపెనీ మీదుగా వెళ్తే పరిగి వెళ్లేందుకు దూరం చాలా తగ్గుతుందని, అందువల్ల మాదారం గ్రామ ప్రజలతో పాటు మంచన్ పల్లి, పేట మాదారం, పోల్కంపల్లి, గట్టుపల్లి, నిజాంపేట్, మేడిపల్లి, దుర్గయ్య నికే పల్లి గ్రామ ప్రజలు కూడా ఈ మార్గంలోనే రాకపోకలు సాగిస్తున్నారని ఆయన తెలిపారు. మాదారం గ్రామం నుండి రంగాపూర్ మీదుగా పరిగి వెళ్లాలంటే రోడ్డుపై మలుపులు ఎక్కువ ఉండడంతో ప్రజలు తరచూ రోడ్డు ప్రమాదాల గురవుతున్నారు. పెట్టుకొని అధికారుల స్పందించి మాదారం గ్రామం వెనుక భాగం మంచన్ పల్లి, బీటీ రోడ్డు నుండి బ్రహ్మంగారి ఆలయం పక్క నుండి ప్లైవుడ్ కంపెనీ వెనుకుల నుండి బీజాపూర్ హైవే రోడ్డు వరకు కొత్తగా బీటీ రోడ్డు నిర్మిస్తే ప్రమాదాలు పూర్తిగా నివారించబడ తాయి. ఈ నూతన మార్గం అందుబాటులోకి వస్తే.. పరిగి వెళ్లే వాహనదారులకు ప్రయాణ సమయం చాలా వరకు తగ్గుతుందని పాలకులను సంబంధిత అధికారులను కోరిన ?సర్పంచ్ బోయిని రాములు,

- లొంక హనుమాన్ దేవాలయం వరకు బీటీ రోడ్డు నిర్మించాలి..

అదేవిధంగా ప్రయాణికులకు మరింత లబ్ధి చేకూర్చేలా మరో లింక్ రోడ్డు నిర్మాణాన్ని కూడా తప్పనిసరి నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్లైవుడ్ కంపెనీ నుండి కడ్లాపూర్ లొంక హనుమాన్ దేవాలయం వరకు బీటీ రోడ్డు నిర్మించాలని కోరారు. ఈ రోడ్డు పూర్తయితే హైదరాబాద్ నగర వాసులకు వికారాబాద్, శంకర్ పల్లి, ఇతర ప్రాంతాల నుండి వచ్చే భక్తు లకు, ప్రయాణికు లకు ఎంతో సులువైన షార్ట్‌కట్ మార్గం ఈ మార్గంలో బీటీ రోడ్డు నిర్మిస్తే.. తద్వారా సమయం ఆదా అవు తుందని ఆయన వివరించారు. ?అధికారులు ప్రభుత్వం స్పం దించి ఈ రహదారుల నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు పనులను ప్రారంభించాలని బోయిని రాములు విజ్ఞప్తి చేశారు.

- వెంటనే నిధులు కేటాయించాలి...

ప్రస్తుతం ఈ దారి పూర్తిగా మట్టిరోడ్డుగా ఉండి, పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో ప్రయాణం తీవ్ర నరకంగా మారిందని వాపోయారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రత్యేక నిధులు కేటాయించి బీటీ రోడ్డును నిర్మిస్తే



చుట్టుపక్కల అనేక గ్రామాల ప్రజలకు రాకపోకలు చాలా సులువుగా ఉంటాయని, ప్రమాదాలు కూడా తప్పుతాయని సర్పంచుల సంఘం అధ్యక్షులు బోయిని రాములు ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

జాతీయ రహదారులపై దసరా ట్రాఫిక్ - చౌటుప్పల్ దాటేందుకు 45 నిమిషాల టైం

హైదరాబాద్, అక్టోబర్ 17::



దసరా పండగను సొంతూళ్లలో జరుపుకునేందుకు నగరం పల్లెబాట పట్టారు. దీంతో జాతీయ రహదారులపై రద్దీ భారీగా పెరిగిపోయింది. చాలామంది కుటుంబంతో సహా సొంత వాహనాల్లో బయలుదేరారు. హైదరాబాద్-విజయవాడ హైవేతో పాటు హైదరాబాద్-ముంబై, చెన్నై వైపు వెళ్లే రహదారులపై వెహికల్స్ నెమ్మదిగా సాగుతున్నాయి. రేపు ఆదివారం సద్దుల బతుకమ్మ, సోమవారం మహన్నవమి, మంగళవారం విజయ దశమి.. పండుగ సెలవులు కావడంతో అంతా ఊళ్లకు బయలుదేరారు.చౌటుప్పల్ దాటడం పెద్ద గండమేరహదారి విస్తరణ పనులు, ప్లై ఓవర్ పనులు సాగుతున్న హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ భారీగా పెరిగింది. యాదాద్రి జిల్లా చౌటుప్పల్ వద్ద వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. చౌటుప్పల్‌లో ప్లై ఓవర్ల నిర్మాణం వల్ల వాహనాల వేగం తగ్గించాల్సి వస్తోంది. రద్దీ పెరిగిపోయి 3 కిలోమీటర్ల నుంచి వాహనాలు ఆగిపోయాయి. చౌటుప్పల్ పట్టణాన్ని దాటేందుకు 45 నిమిషాలకు పైగా సమయం పడుతోంది. అర్ధరాత్రికి ఈ సమయం మరింత పెరిగే అవకాశం ఉంది.చిట్యాల వద్ద అదే పరిస్థితిచౌటుప్పల్ దాటినా చిట్యాల వద్ద అదే సమస్య. ఇక్కడ నిర్మిస్తున్న ప్లై ఓవర్ పనుల వద్ద సాధారణంగానే ట్రాఫిక్ నెమ్మదిగా సాగుతుంది. ఇప్పుడు పండుగ సీజన్ కావడంతో రద్దీ నాలుగింతలు పెరిగింది. ఇక్కడ కూడా సుమారు గంట నుంచి ట్రాఫిక్?లో ఆగిపోయిన వాహనదారులు విజయవాడ హైవేపై పడిగాపులు కాస్తున్నారు. పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాల రద్దీ పెరగడంతో 24 టోల్ బూత్‌లలో 16 విజయవాడ వైపు తెరిచి ఉంచారు.ట్రాఫిక్ పోలీసులపై వాహనదారులు సీరియస్‌రంగారెడ్డి, నల్గొండ, యాదాద్రి పోలీసులు ట్రాఫిక్ వేగంగా సాగేందుకు చేపట్టిన చర్యలతో పెద్దగా ఫలితం కనిపించడం లేదు. పోలీసులు సరైన చర్యలు తీసుకోవడం లేదని వాహనదారులు ఆరోపిస్తున్నారు. అటు హైదరాబాద్-వరంగల్, హైదరాబాద్-కరీంనగర్ రహదారులపైనా ఇదే పరిస్థితి. యాదాద్రి టోల్‌ప్లాజా వద్ద వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి.బస్సులు సరిపోక ప్రైవేటు వైపు మొగ్గుమరోవైపు ఇళ్లకు వెళ్లేవారితే హైదరాబాద్‌లోని ప్రధాన బస్టాండ్లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. ఎంజీబీఎస్, జేబీఎస్, దిల్‌సుఖ్‌నగర్?తో పాటు ఎల్బీనగర్, ఉప్పల్, ఆరాంఘర్ వద్ద రద్దీ నెలకొంది. రద్దీకి అనుగుణంగా బస్సులు నడుపుతున్నామని ఆర్టీసీ చెబుతున్నా సరిపోవడం లేదు. బస్సులన్నీ కిక్కిరిసి నడుస్తున్నాయి. దీనికి తోడు స్పెషల్ బస్సుల పేరుతో 50శాతం అదనంగా తీసుకుంటున్నారని ప్రయాణికులు మండిపడుతున్నారు. దీంతో ప్రైవేటు వాహనాలకు డిమాండ్ పెరిగింది. డబ్బులు పోయినా ఫర్వాలేదు కానీ వేగంగా ఇంటికి చేరాలని కొందరు భావిస్తున్నా జాతీయ రహదారులపై ట్రాఫిక్ జామ్?లు వారి పండగ ఉత్సాహాన్ని నీరుగారుస్తున్నాయి.

వికలాంగుల హక్కుల సాధనే నా ప్రథమ కర్తవ్యం.

- వికలాంగులకు రూ.6 వేల పింఛను,ఇవ్వాలి
- ఇందిరమ్మ ఇళ్లలో 4 శాతం రిజర్వేషన్ కల్పించాలి...
- చౌడాపూర్ మండల నూతన అధ్యక్షురాలు జోగు వెంకటమ్మ

చౌడాపూర్, అక్టోబర్ 18(తెలంగాణ డైలీ న్యూస్) :
వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి నూతన అధ్యక్షురాలిగా కొత్తపల్లి గ్రామానికి చెందిన జోగు వెంకటమ్మ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం చౌడాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పోతురాజు సుధీర్ ఆమెకు నియామక పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. అదేవిధంగా నూతన మండల కార్యవర్గాన్ని కూడా ఎన్నిక చేశారు. సమితి మండల ఉపాధ్యక్షుడిగా మల్కాపూర్ గ్రామానికి చెందిన కర్రి వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల ఆంజనేయులు, కోశాధికారిగా కర్నె కృష్ణయ్య, సలహాదారులుగా వీరాపూర్ పి.నర్సింలు నియమితులయ్యారు.?ఈ సందర్భంగా చౌడాపూర్ మండల అధ్యక్షురాలిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జోగు వెంకటమ్మ మాట్లాడుతూ, తనపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జిల్లా అధ్యక్షుడు పోతురాజు సుధీర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను బాధ్యతాయుతంగా, సమర్థవంతంగా నిర్వహిస్తూ జిల్లా



నాయకత్వం తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు. చౌడాపూర్ మండల వ్యాప్తంగా ఉన్న వికలాంగుల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితిని మండలంలో గ్రామ స్థాయి వరకు మరింత బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా అధ్యక్షుల ఆదేశాల మేరకు త్వరలోనే చౌడాపూర్ మండలంలోని ప్రతి గ్రామంలోనూ నూతన కమిటీలను ఏర్పాటు చేసి, వికలాంగులందరినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చి సంఘటితం చేస్తామని తెలిపారు. వికలాంగుల చట్టబద్ధమైన హక్కుల సాధన కోసం ఎల్లప్పుడూ పోరాటం కొనసాగిస్తానని ఆమె ఉద్ఘాటించారు.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. వికలాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ముందు నాలుగు ప్రధాన ప్రతిపాదనలను ఉంచారు. అందులో భాగంగా ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేసిన విధంగా వికలాంగుల పింఛనును నెలకు రూ.6 వేలకు పెంచి తక్షణమే చెల్లించాలని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో వికలాంగులకు చట్టప్రకారం 4 శాతం రిజర్వేషన్ వర్తింపజేయాలని కోరారు. దాంతోపాటు వికలాంగుల సమస్యలను వేగంగా పరిష్కరించడానికి, వారి శ్రేయస్సును పర్యవేక్షించడానికి ప్రత్యేక సంక్షేమ శాఖను ఏర్పాటు చేయాలని, రాజ్యాధికారంలో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించి నిర్ణయాత్మక ప్రక్రియల్లో వారిని భాగస్వాములను చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం అర్హులైన వికలాంగులందరికీ చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తన నియామకానికి సహకారాన్ని అందించిన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఊరడి హన్మంతు, ఎం.చుక్కయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వెంకటేశం, దారూర్ మండల అధ్యక్షుడు జూనీ మహేష్‌లకు ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వికలాంగుల హక్కుల పరిరక్షణ సంక్షేమం కోసం అందరూ సమష్టిగా పోరాడుతామని పేర్కొన్నారు.

మద్యం మత్తులో కారుతో బీభత్సం.

- రెండు బైకులను ఢీ కొట్టిన కారు..
- ఒకరు మృతి ముగ్గురికి తీవ్ర గాయాలు





షాద్ నగర్, అక్టోబర్ 18 (తెలంగాణ డైలీ న్యూస్) :
రోడ్డుపై మద్యం తాగి వాహనాలు నడపవద్దని ఎంత చెబుతున్నా కొందరిలో మార్పు రావడం లేదు. ఉదయాన్నే పీకలదాకా మద్యం సేవించి, కారుతో బీభత్సం సృష్టించిన ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోగా, ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాదకర ఘటన రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణ శివారులోని పరిగి రోడ్డులో శనివారం ఉదయం చోటుచేసుకుంది.?స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కారు డ్రైవర్ ఉదయమే మద్యం తాగి, అతివేగంగా, నిర్లక్ష్యంగా కారు నడిపాడు. ఆ కారులో మద్యం బాటిళ్లు కూడా దర్శనమిచ్చాయి. మొదట సర్దార్‌నగర్ వద్ద కక్కునూరు గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు వెళ్తున్న బైక్‌ను ఈ కారు బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో బైక్‌పై ఉన్న ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. అక్కడి నుంచి ఆగకుండా దూసుకెళ్లిన అదే కారు, షాద్‌నగర్ పట్టణ శివారులోని గ్రానైట్ కంపెనీ సమీపంలో మరో బైక్‌ను కూడా ఢీకొట్టింది. అనంతరం కారు అదుపుతప్పి రోడ్డుపై పల్టీలు కొడుతూ పక్కనే ఉన్న చెట్ల పొదల్లోకి దూసుకెళ్లి ఆగిపోయింది.

– ఒకరి మృతి.. ముగ్గురికి గాయాలు...
ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వ్యక్తి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. బైక్‌లపై ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని కూడా ఆసుపత్రికి పంపించారు. ప్రమాదానికి మద్యం మత్తు, అతివేగమే కారణమని భావిస్తున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

– ”కర్మ రిటర్న్స్” అంటే ఇదేనేమో..
ఈ ఘటనలో ఒక విచిత్రమైన విషయం చర్చనీయాంశమైంది. మొదట సర్దార్‌నగర్ వద్ద కారు ఢీకొన్నప్పుడు తీవ్ర గాయాలపాలైన క్షతగాత్రుల కోసం స్థానికులు 108 అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. ఆ అంబులెన్స్ ఆ బాధితులను కాపాడేందుకు బయలుదేరింది. ?అదే సమయంలో, కొద్దిదూరంలోనే రెండో ప్రమాదానికి గురైన కారు డ్రైవర్ చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడాడు. అక్కడ ఉన్నవారు కూడా అతడిని కాపాడటానికి అంబులెన్స్ కోసం ప్రయత్నించగా.. అప్పటికే మొదటి ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించేందుకు ఆ అంబులెన్స్ వెళ్లిపోయింది. చివరికి తన ప్రాణాలు పోయే సమయానికి తనకే ఆ అంబులెన్స్ సాయం అందకపోయేసరికి.. “మనం చేసిన పాపానికి తగిన మూల్యం చెల్లించుకోవడం అంటే ఇదేనేమో” స్థానికులు చర్చించుకున్నారు.

దసరా కు ఊరు వెళ్తున్నారా జాగ్రత....



● బండమీది వెంకటేష్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు చేవెళ్ల నియోజకవర్గం

చేవెళ్ల అక్టోబర్ 17
దసరా పండుగకు ఊరికి వెళ్తున్న వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని బండమీది వెంకటేష్ తెలిపారు. వెంకటేష్ ఆయన మాట్లాడారు.దసరా సెలవులకు వెళ్లే ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మండల ప్రజలను అప్రమత్తం చేశారు. దసరా సెలవులు పురస్కరించుకొని తమ స్వగ్రామాలు, విహార యాత్రలకు తరలి వెళ్తుండటంతో, ఇండ్లల్లో చోరీలను నియంత్రణ చేసేందుకు పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. అలాగే చోరీల కట్టడికై ప్రజలు సైతం తమ వంతు బాధ్యత. పోలీసులు తెలిపిన ఈ క్రింది సూచనలను పాటించాల్సిందిగా ఆయన కోరారు. సెలవుల్లో బయటకు వెళ్ళినప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టం ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్లు ఏర్పాటు చేసుకోవడం మంచిది.తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో లేదా మీ గ్రామ పోలీస్ అధికారికి సమాచారం ఇవ్వండి. వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలే తప్ప, పక్కింటి వారికి తెలిసిన వారికి ఇచ్చి మోసపోవద్దు. మీ వాహనాలు ఇంటి ఆవరణలోనే పార్క్ చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిది. సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండి. మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి.

మదన్‌పల్లిలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు



● ఆటపాటలు, నృత్యాలతో సందడి చేసిన మహిళలు.. గ్రామంలో పండుగ వాతావరణం



మక్లూర్, అక్టోబర్ 17: నిజామాబాద్ జిల్లా మక్లూర్ మండలం మదన్‌పల్లి గ్రామంలో బతుకమ్మ పండుగ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను అలంకరించి, ఆటపాటలు, నృత్యాలతో సందడి చేశారు. మహిళల కోలాహలం మధ్య గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహిళలు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. సంప్రదాయ పాటలు పాడుతూ, బతుకమ్మల చుట్టూ ఆడిపాడుతూ పండుగ సంబరాలను ఆనందంగా జరుపుకున్నారు. మహిళల ఆటపాటలు, సందడితో మదన్‌పల్లి గ్రామం పండుగ శోభను సంతరించుకుంది.

భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు



● పాల్గొన్న బీరంగూడ డివిజన్ బిజెపి అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్

పటాన్చెరు పటాన్‌చెరు నియోజకవర్గం, అమీన్‌పూర్ మండల పరిధిలో నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భ ంగా బీరంగూడ డివిజన్ బిజెపి అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ వివిధ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపాలను సం దర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులతో కలిసి ఆధ్యాత్మిక కార్య్ర కమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. కిష్టారెడ్డిపేట్ గ్రామంలో దొంతు పెంటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ, పటేల్ గూడ గ్రామంలో రొయ్యల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలలో అలాగే వివిధ కాలనీలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయా ప్రాంతాల ఉత్సవ నిర్వాహకులు, భక్తులు ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఈర్లరాజు ముదిరాజ్ మాట్లాడుతూ, నవరాత్రి ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక వేడుకలు మాత్రమే కాకుండా, హిందూ సంస్కృతి, సంప్రదాయాలు, భక్తి భావం, సామాజిక ఐక్యతను చాటిచెప్పే పవిత్రమైన పండుగలని,సనాతన ధర్మ పరిరక్షణ మనందరి బాధ్యత అని అన్నారు మన సంస్కృతిని మనమే కాపాడుకోవాలి. మన సంప్రదాయాలను భావితరాలకు అందించాలి. ధర్మాన్ని ఆచరిస్తూ, సేవాభావంతో సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలి” అని ఆయన పిలుపునిచ్చారు.దుర్గామాత ఆరాధన స్త్రీశక్తికి, ధర్మానికి, ధైర్యానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి ఉత్సవాలు యువతలో ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడంతో పాటు ప్రజల మధ్య సోదరభావం, ఐక్యతను బలోపేతం చేస్తాయని తెలిపారు. అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని చాటిచెబుతాయని, భక్తితో పాటు సేవా దృక్పథం కూడా ప్రతి ఒక్కరిలో ఉండాలని అన్నారు. పండుగలు కులమతాలకు అతీతంగా ప్రజలందరినీ కలిపే వేదికలుగా నిలవాలని ఆకాంక్షించారు. అమ్మవారి కృపతో అమీన్‌పూర్ మండలంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

ఏఐపై అతిగా ఆధార పడుతున్న యువత.. మానసిక ఆరోగ్యం దెబ్బ తింటుందని నిపుణుల హెచ్చరిక..

కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో, దానిపై అతిగా ఆధారపడడం యువత మానసిక ఆరోగ్యానికి కొత్త సవాలుగా మారే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రచనలు చేయడం, సందేహాలకు సమాధానాలు తెలుసుకోవడం, వ్యక్తిగత సమస్యలపై సలహాలు తీసుకోవడం, భావోద్వేగ పరమైన తోడ్పాటు పొందడం వంటి అవసరాల కోసం చాలామంది ఏఐ చాట్‌బాట్‌లను ఆశ్రయిస్తున్నారు. గతంలో ఆహారం, సంస్కృతి, కథనాలపై ఆసక్తిగా రచనలు చేసిన ఓ యువ రచయిత.. ఇప్పుడు ఏఐ సహాయం లేకుండా రాయలేకపోతున్నానని చెప్పడం ఈ సమస్య తీవ్రతను తెలియజేస్తోంది. అయితే, ఏఐని తరచూ ఉపయోగించడం మాత్రమే వ్యసనంగా భావించకూడదు. దాని సహాయం లేకుండా పని చేయలేకపోవడం, నిర్ణయాలు తీసుకోలేకపోవడం లేదా భావోద్వేగాలను నియంత్రించలేకపోవడం వంటి పరిస్థితులు ఏర్పడినప్పుడు ఆందోళన చెందాల్సి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.


ఏఐ చాట్‌బాట్‌ల పట్ల ఆకర్షణ..
యువతకు చిన్నప్పటి నుంచే డిజిటల్ సంభాషణలు, ఆన్‌లైన్ సమాచార వినియోగం అలవాటుగా మారడంతో ఏఐ చాట్‌బాట్‌లకు త్వరగా ఆకర్షితులవుతున్నారని నిపుణులు వివరిస్తున్నారు. తక్షణమే సమాధానాలు అందించడం, వ్యక్తిగతంగా స్పందిస్తున్నట్లు అనిపించడం వల్ల వాటిపై నమ్మకం పెరుగుతోంది. గణిత సమస్యలకు సరైన సమాధానాలు ఇచ్చే ఏఐ, వ్యక్తిగత సంబంధాలు, భావోద్వేగ సమస్యలపైనా సరైన సలహా ఇస్తుందని కొందరు భావిస్తున్నారు. కానీ ఒక సమాధానం స్పష్టంగా, నమ్మకంగా కనిపించినంత మాత్రాన అది సరైనదని చెప్పలేం. పదేపదే ఏఐ నుంచే ధైర్యం, ఆమోదం, సాంగత్యం కోరుకోవడం.. మనుషులతో మాట్లాడడం కంటే చాట్‌బాట్‌తో సంభాషించడమే సులభంగా అనిపించడం భావోద్వేగ పరమైన ఆధారపడడానికి సంకేతాలు అవుతాయని నిపుణులు పేర్కొంటున్నారు. ఒంటరితనం, సామాజిక భయం ఎదుర్కొంటున్నవారికి ఇది తాత్కాలిక ఉపశమనం కలిగించినా, నిజ జీవిత సంబంధాల్లో ఎదురయ్యే భిన్నాభిప్రాయాలు, నిరాశ, అనిశ్చితిని ఎదుర్కొనే సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకునే అవకాశాలు తగ్గుతాయి.

సృజనాత్మకతపై ప్రభావం..
ఏఐపై అధికంగా ఆధారపడడం సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన, స్వతంత్ర నిర్ణయ సామర్థ్యంపైనా ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రచనలకు ఆలోచనలు రూపొందించడం, సమాచారాన్ని క్రమబద్ధీకరించడం, వాదనల్లో లోపాలను గుర్తించడం వంటి పనుల్లో ఏఐ సహాయకరంగా ఉంటుంది. అయితే, ఏఐ ఇచ్చిన సమాధానాలను ప్రశ్నించకుండా స్వీకరిస్తూ, స్వయంగా ఆలోచించడం, విశ్లేషించడం, కొత్త ఆలోచనలు అభివృద్ధి చేసుకోవడం వంటి ప్రక్రియలను పక్కనపెడితే నేర్చుకునే అవకాశాలు తగ్గుతాయి. నిద్ర, ఉద్యోగం, చదువు లేదా కుటుంబ బాధ్యతలను నిర్లక్ష్యం చేస్తూ గంటల తరబడి చాట్‌బాట్‌లతో గడపడం, స్నేహితులు, కుటుంబ సభ్యులకు దూరమవడం, ఏఐ అందుబాటులో లేనప్పుడు ఆందోళన చెందడం, సాధారణ నిర్ణయాలకూ దాని ఆమోదం కోరుకోవడం వంటి లక్షణాలను గమనించాలని సూచిస్తున్నారు. అయితే, ఏఐ వినియోగం వల్ల మెదడు పనితీరు లేదా సృజనాత్మకత తప్పనిసరిగా దెబ్బతింటాయని నిర్ధారించే ఆధారాలు ఇంకా సరిపోవు. దాని దీర్ఘకాలిక ప్రభావాలపై మరింత పరిశోధన అవసరమని స్పష్టం చేస్తున్నారు.

అవగాహన పెంచడం అవసరం..
భారత్‌లో యువత సంఖ్య అధికంగా ఉండడం, మానసిక ఆరోగ్య నిపుణుల సేవలు అందరికీ సులభంగా అందుబాటులో లేకపోవడం వంటి కారణాలతో ఈ అంశంపై అవగాహన పెంచడం ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు.

మీకు ఫ్యాటీ లివర్ సమస్య ఉందా అయితే ఈ పండ్లు తప్పక తినాలి

ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడుతున్న వారి సంఖ్య ఈమధ్య కాలంలో పెరుగుతున్నది. చాలామందిలో ఈ సమస్య ఉన్నా స్వల్ప లక్షణాలతో గుర్తించలేకపోతారు. అయితే గుర్తించేసరికి సమస్య ముదిరి కాలేయం దెబ్బతినడం మొదలవుతుంది. అధిక కొవ్వులు ఉండే ఆహారం , జంక్ ఫుడ్ ఆల్కాహాల్ అలవాటు వంటివి ఫ్యాటీ లివర్ సమస్యకు దారితీస్తాయి. శరీరానికి వ్యాయామం లేకపోవడం కూడా ఈ సమస్యను పెంచుతుంది. అయితే కొన్ని రకాల పండ్ల (ఖీతీబఙం) ను తరచూ తీసుకోవడం ద్వారా ఫ్యాటీ లివర్ సమస్యను నియత్రించవచ్చని నిపుణులు చెబుతున్నారు.



అవకాడోలు
వీటిలో ఆరోగ్యకరమైన ఒమెగా--3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. దాంతోపాటు మన కాలేయం సమర్థవంతంగా పనిచేసేందుకు, శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించేందుకు తోడ్పడే రసాయన సమ్మేళనాలు కూడా వీటిలో ఎక్కువ. ఇవి కాలేయ కణాలు దెబ్బతినకుండా కాపాడుతాయని నిపుణులు చెబుతున్నారు.

పొప్పడిపండ్లువీటిలో
అద్భుతమైన జీర్ణ సంబంధిత ఎంజై ములు ఉంటాయి. ఈ ఎంజైములు జీర్ణశక్తిని పెంచడంతోపాటు కాలేయాన్ని రక్షిస్తాయని నిపుణులు చెబుతున్నారు. శరీరంలో విష పదార్థాలను తొలగించడంలో, పోషకాలను శరీరం బాగా సంగ్రహించడంలో పొప్పడి పండు బాగా పనిచేస్తుందని అంటున్నారు.

దానిమ్మ
దానిమ్మలో పాలిఫెనాల్స్‌గా పిలిచే రసాయన సమ్మేళనాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి కాలేయం దెబ్బతినకుండా కాపాడుతాయి. కాలేయం చుట్టూ కొవ్వు చేరకుండా అడ్డుకుంటాయి. మొత్తం శరీర ఆరోగ్యానికి కూడా బాగా తోడ్పడుతాయని నిపుణులు పేర్కొంటున్నారు.

నారింజ, బత్తాయి, నిమ్మ
నిమ్మజాతి పండ్లలో విటమిన్ సి ఎక్కువ. విటమిన్ సి శరీరంలో విష పదార్థాలను బయటికి పంపడంలో కాలేయానికి తోడ్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. అదే సమయంలో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తుందని, దీనివల్ల కాలేయం సమర్థంగా పనిచేస్తుందని అంటున్నారు. పుచ్చపండుపుచ్చపండ్లలోనూ యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. కాలేయం నుంచి విష పదార్థాలను బయటికి పంపించి, సమర్థవంతంగా పనిచేసే ందుకు ఇవి తోడ్పడతాయి. ఇవి శరీరంలో నీటి శాతం తగిన స్థాయిలో ఉండేలా చూస్తా యని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

బెర్రీలు
బెర్రీ జాతి పండ్లలో విభిన్నమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. అదే సమయంలో కాలేయం సమర్థవంతంగా విష పదార్థాలను వడగట్టేందుకు తోడ్పడతాయి.

యాపిల్స్
వీటిలో విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. ఇవి కాలేయం పనితీరును మెరుగుపరుస్తాయి. దాని చుట్టూ కొవ్వు చేరకుండా నియంత్రిస్తాయి. ఫ్యాటీ లివర్ సమస్యను అరికడతాయని నిపుణులు వివరిస్తున్నారు.

గమనిక
పండ్లు ఏవైనా సరే ఆరోగ్యానికి మంచితే అయినా షుగర్ వంటి సమస్యలతో బాధపడుతున్నవారు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అందువల్ల వైద్యుల సలహా తీసుకోవడం మంచిదని అంటున్నారు.

జనరల్ న్యూస్

డెబ్యూ మ్యాచ్‌లో అదరగొట్టిన నికీ ప్రసాద్.. జింబాబ్వేపై 4 వికెట్ల తేడాతో భారత్ విజయం..!



రాయ్‌పూర్‌లో జింబాబ్వే మహిళలతో జరిగిన తొలి టీ20లో భారత మహిళల జట్టు అదరగొట్టింది. 115 పరుగుల లక్ష్యాన్ని 15.4 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 116 పరుగులు చేసి ఛేదించింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ శుభారంభం చేసింది. ఈ మ్యాచ్‌తో పూర్తి స్థాయి కెప్టెన్‌గా స్మృతి మంధాన కొత్త అధ్యాయాన్ని విజయంతో ప్రారంభించింది.115 పరుగుల లక్ష్యం..

టాస్ గెలిచిన భారత కెప్టెన్ స్మృతి మంధాన తొలుత బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన జింబాబ్వే మహిళల జట్టు 20 42 పరుగులతో రాణించగా, షార్న్ మేయర్స్ 43 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు.భారత బౌలర్లలో నందని శర్మ రెండు వికెట్లు పడగొట్టారు. క్రాంతి గౌడ్‌శ్రీ చరణి (అరుంధతి రెడ్డి ఒక్కో వికెట్ తీశారు. ఫలితంగా జింబాబ్వే 114 పరుగులకే పరిమితమైంది.దీప్తి శర్మ అద్భుత ఇన్నింగ్స్..115 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆరంభంలోనే వికెట్లు కోల్పోయే పరిస్థితి ఎదురైంది. అయితే దీప్తి శర్మ (ణవవజ్ఞఅ స్మృతీఎఫ) కీలక ఇన్నింగ్స్ ఆడి జట్టును లక్ష్యానికి చేరువ చేశారు. ఆమె 35 బంతుల్లో 49 పరుగులు చేసి అర్ధశతకానికి ఒక్క పరుగు దూరంలో వెనుదిరిగారు.దీప్తి ఔటైన తర్వాత కూడా నికీ ప్రసాద్ బాధ్యత తీసుకున్నారు. అరంగేట్ర మ్యాచ్‌లోనే ఆమె కీలక పాత్ర పోషించారు. చివర్లో భారత్ విజయానికి అవసరమైన పరుగులను పూర్తి చేసింది.భారత్ విజయంలో నికీ ప్రసాద్ బ్యాటింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆమె 35 బంతుల్లో 39 పరుగులు చేసి జట్టు విజయానికి బాటలు వేశారు. ఆమె ఇన్నింగ్స్‌లో

కోచ్‌లు నిద్రపోతున్నారా.. చెత్త బౌలింగ్, పేరమ చెత్త ఫీల్డింగ్..



వెస్టిండీస్‌తో జరిగిన నాల్గవ టీ20 మ్యాచ్‌లో టీమిండియా ఘోర పరాజయం పాలవడంపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ మ్యాచ్‌లో భారత జట్టు ఓటమికి ఫీల్డింగ్, బౌలింగ్ వైఫల్యాలే ప్రధాన కారణాలని ఆయన స్పష్టం చేశారు. సిరీస్‌లో రెండో టీ20 మ్యాచ్‌లో ఈ రెండు సమస్యలే నాల్గవ మ్యాచ్‌లోనూ పునరావృతమయ్యాయని గవాస్కర్ పేర్కొన్నారు.భారత జట్టు బ్యాటింగ్‌లో సంజు శాంసన్ హాఫ్ సెంచరీ, తెలుగు కుర్రాళ్లు తిలక్ వర్మ (43), నితీష్ కుమార్ రెడ్డి (41), అభిషేక్ శర్మ (29) పరుగులతో పోరాడినప్పటికీ, 248 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించలేకపోయారు. ముఖ్యంగా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (16), ఇషాన్ కిషన్ (6), నమన్ ధీర్ (0), అక్షర్ పటేల్ (3) వంటి కీలక బ్యాట్స్‌మెన్ పూర్తిగా విఫలమయ్యారు. అయితే చివరి వరకు పోరాడినప్పటికీ జట్టు గెలవలేకపోవడానికి ప్రధాన కారణం టీమిండియా బౌలింగ్, ఫీల్డింగ్ వైఫల్యమే అని గవాస్కర్ విశ్లేషించారు.అందివచ్చిన క్యాచ్‌లను అందుకోలేకపోవడం, సరైన లెంగ్త్‌తో బౌలింగ్ చేయలేకపోవడం, అందుకు తగ్గ వ్యూహాలు, బౌలర్లకు కెప్టెన్ నుంచి సూచనలు లేకపోవడం మ్యాచ్ ఓటమికి కారణమయ్యాయి. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ బౌలర్లు దారుణంగా పరుగులు ఇస్తున్నప్పటికీ, వారి దగ్గరికి వెళ్లి సలహాలు ఇవ్వకపోవడంపై విమర్శలు వస్తున్నాయని గవాస్కర్ అన్నారు. స్వదేశంలో ఆడుతున్నప్పటికీ బౌలింగ్‌లో నియంత్రణ లేకపోవడంపైనా తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. మయాంక్ యాదవ్ ఏకంగా నాలుగు ఓవర్లలో 50కి పైగా పరుగులు సమర్పించుకోగా, నమన్ ధీర్ వేసిన ఒకే ఓవర్‌లో 19 పరుగులు ఇచ్చారు. డెత్ ఓవర్లలో సరిగ్గా బౌలింగ్ చేయలేకపోవడం వెస్టిండీస్ భారీ స్కోరు సాధించడానికి దోహదపడింది.

టీ20 క్రికెట్ హిస్టరీలోనే తొలి టీంగా వెస్టిండీస్ భారీ రికార్డ్.

అందువల్ల టాప్-5 క్రమం విషయంలో మీ సమాచారం సరైనదే: వెస్టిండీస్, భారత్, న్యూజిలాండ్, పాకిస్థాన్, దక్షిణాఫ్రికా.



: టీ20 క్రికెట్ అంటేనే భారీ షాట్లు, సిక్సర్ల వర్షం. ఈ ఫార్మాట్‌లో ఆరంభం నుంచే పవర్ హిట్టింగ్‌కు పేరుగాంచిన వెస్టిండీస్ (ఔవర్ ×అఅఅవం) ఇప్పుడు దాన్ని గణాంకాల్లోనూ నిరూపించింది. ఇండోర్‌లో భారత్‌తో జరిగిన మూడో టీ20×కి ముందు అందుబాటులో ఉన్న గణాంకాల్లో వెస్టిండీస్ 1,997 సిక్సర్లతో అగ్రస్థానంలో ఉంది. భారత్ 1,989 సిక్సర్లతో రెండో స్థానంలో ఉంది. ఈ గణాంకాలు వెస్టిండీస్, భారత్ మధ్య సిక్సర్ల పోటీ ఎంత దగ్గరగా ఉందో చూపిస్తున్నాయి. ఇండోర్ మ్యాచ్‌లో వెస్టిండీస్ 2,000 మార్క్‌ను దాటడంతో కొత్త చరిత్ర నమోదైంది.ఇక్కడ 1,997/1,989/1,585 వంటి బేస్ గణాంకాలు అందుబాటులో ఉన్న సమగ్ర గణాంక పట్టిక నుంచి తీసుకున్నవి; వెస్టిండీస్, భారత్ 2026లో ఆ తర్వాత ఆడిన మ్యాచ్‌లతో తాజా సంఖ్యలు మారాయి. పాత పట్టికలో ఇంగ్లండ్ 1,406, ఆస్ట్రేలియా 1,400 సిక్సర్లతో తదుపరి స్థానాల్లో ఉన్నాయి.

వెస్టిండీస్ ఎందుకు ముందుంది?

వెస్టిండీస్ బ్యాటింగ్ సంస్కృతిలోనే పవర్ హిట్టింగ్ ఒక ప్రధాన భాగం. క్రిస్ గేల్, కీరన్ పొలార్డ్, నికోలస్ పూరన్, ఎవిన్ లూయిస్, రోవ్‌మన్ పావెల్ వంటి భారీ హిట్టర్లు ఆ జట్టు సిక్సర్ల సంఖ్యను భారీగా పెంచారు.ముఖ్యంగా నికోలస్ పూరన్ వెస్టిండీస్ తరఫున టీ20×ల్లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాటర్‌గా నిలిచాడు. 2024 టీ20 ప్రపంచకప్‌లోనే అతడు క్రిస్ గేల్‌ను అధిగమించి వెస్టిండీస్ తరఫున

ఐటీ షేర్లలో భారీ ర్యాలీ.. టెక్ మహీంద్రా, విప్రో, ఇన్ఫోసిస్, టీసీఎస్ షేర్లు ఎందుకు పెరిగాయి?



భారత స్టాక్ మార్కెట్‌లో ఐటీ కంపెనీల షేర్లు మరోసారి జోరందుకున్నాయి. టెక్ మహీంద్రా, విప్రో, ఇన్ఫోసిస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (ఙజూ) షేర్లు ట్రేడింగ్‌లో గణనీయంగా పెరిగాయి. మెరుగైన త్రైమాసిక ఫలితాలు, రాబోయే నెలల్లో పెద్ద డీల్స్ ఖరారయ్యే అవకాశాలు, అంతర్జాతీయ మార్కెట్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) సంబంధిత షేర్లలో చోటుచేసుకున్న ఒడిదుడుకులు ఈ ర్యాలీకి ప్రధాన కారణాలుగా నిలిచాయి.ఐటీ షేర్లలో ఎత పెరుగుదల నమోదైంది?అక్టోబర్ 16 ఉదయం ట్రేడింగ్ సమయంలో ఐటీ రంగానికి చెందిన ప్రధాన షేర్లలో కొనుగోళ్లు పెరిగాయి.టెక్ మహీంద్రా: సుమారు 7.11% పెరుగుదల ఉండగా, విప్రో దాదాపు 4% పెరుగుదల ఉంది. అలాగే ఇన్ఫోసిస్ సుమారు 3.71% పెరుగుదల, టీసీఎస్: దాదాపు 3.19% పెరుగుదల, అలాగే నిఫ్టీ ఐటీ ఇండెక్స్ ఉదయం ట్రేడింగ్‌లో సుమారు 2.8% లాభంతో ఉంది.టెక్ మహీంద్రా ఫలితాలు పెట్టుబడిదారుల్లో ఉత్సాహం:టెక్ మహీంద్రా రెండో త్రైమాసిక ఫలితాలు మార్కెట్ అంచనాలను మించడంతో ఆ కంపెనీ షేర్లపై కొనుగోళ్ల ఆసక్తి పెరిగింది. మెరుగైన ఆదాయం, బలమైన డీల్స్ కంపెనీ పనితీరుపై పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పెంచాయి. నివేదికల ప్రకారం.. సెప్టెంబర్ త్రైమాసికంలో కంపెనీ ఏకీకృత నికర లాభం గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 32.74% పెరిగింది. ఈ నేపథ్యంలో అక్టోబర్ 16న షేరు ధర 8%కు పైగా పెరిగినట్లు నివేదించారు.విప్రో ఆదాయం అంచనాలను మించిందివిప్రో షేర్లు కూడా లాభాల్లో ట్రేడయ్యాయి. సెప్టెంబర్ త్రైమాసికంలో కంపెనీ ఆదాయం విశ్లేషకుల అంచనాలను అధిగమించింది. భవిష్యత్తులో ఆలస్యమైన కొన్ని పెద్ద డీల్స్ ఖరారయ్యే అవకాశాలు ఉన్నాయన్న యాజమాన్య వ్యాఖ్యలు కూడా షేర్లకు మద్దతునిచ్చాయి.అయితే, విప్రో విషయంలో కొన్ని ఆందోళనలు ఇంకా ఉన్నాయి. కొత్త డీల్స్ బుకింగ్స్ తగ్గడం, సమీప కాలంలో ఆదాయ వృద్ధిపై పరిమిత అంచనాలు ఉండటం వంటి అంశాలు కంపెనీ భవిష్యత్తు పనితీరుపై ప్రభావం చూపవచ్చు. అందుకే షేరు ధర పెరిగిందని కంపెనీ సమస్యలన్నీ పరిష్కారమయ్యాయని భావించకూడదు.ప్రపంచ మార్కెట్లలో ూ× కంపెనీఅంచనాలను మించడంతో ఆ కంపెనీ షేర్లపై కొనుగోళ్ల ఆసక్తి పెరిగింది. ల విలువలు, భారీ పెట్టుబడులపై వచ్చే రాబడుల గురించి ఆందోళనలు పెరిగాయి. దీంతో అంతర్జాతీయ టెక్నాలజీ షేర్లలో అమ్మకాల ఒత్తిడి ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో పెట్టుబడిదారులు భారత ఐటీ కంపెనీల విలువలను, వాటి త్రైమాసిక ఫలితాలను మళ్లీ పరిశీలించడం ప్రారంభించారు. మంచి ఫలితాలు ప్రకటించిన భారతీయ ఐటీ కంపెనీల షేర్లలో కొనుగోళ్లు పెరగడానికి ఇది ఒక కారణమైంది.

ఖాతాదారుడు, నామినీ ఇద్దరూ మరణిస్తే బ్యాంకులోని డబ్బు ఎవరికి దక్కుతుంది?

ఈ రోజుల్లో బ్యాంకు ఖాతా కేవలం డబ్బును దాచుకోవడానికి మాత్రమే ఉపయోగపడదు. దీనిని ప్రభుత్వ పథకాల చెల్లింపులు, జీతాలు, రుణ వాయిదాలు, ఆన్‌లైన్ లావాదేవీల కోసం కూడా ఉపయోగిస్తారు. బ్యాంకు ఖాతా తెరిచేటప్పుడు, మనం ఒక నామినీ పేరును ఇస్తాము. ఖాతాదారుడు మరణించిన సందర్భంలో ఖాతా నుండి డబ్బును ఉపసంహరించుకునే ప్రక్రియను సులభతరం చేయడమే నామినీని నియమించడం వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశ్యం.

నామినీ మరణించిన సందర్భంలో..

అయితే ఖాతాదారుడు, నామినీ ఇద్దరూ మరణిస్తే ఏమి జరుగుతుంది? అటువంటి పరిస్థితిలో బ్యాంకులోని డబ్బు దానంతట అదే ప్రభుత్వానికి చెందదు. చట్టబద్ధమైన వారసులు సరైన చట్టపరమైన ప్రక్రియను అనుసరించి ఈ డబ్బును క్లెయిమ్ చేసుకోవచ్చు. వారసుడు ఎవరనేది, అతనికి ఎంత అధికారం ఉందనేది ఆయా చట్టాలు, వీలునామా, కుటుంబ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది.

బ్యాంకులో డబ్బు:బ్యాంకు నుండి డబ్బు పొందే ప్రక్రియను సులభతరం చేసే వ్యక్తిని నామినీ అంటారు. కానీ అతను నామినీ అయినంత మాత్రాన ఆ డబ్బుకు పూర్తి యజమాని అయిపోడు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీ×) మార్గదర్శకాల ప్రకారం, ఒక బ్యాంకు నామినీకి డబ్బు చెల్లించినప్పుడు, చట్టబద్ధమైన వారసుల హక్కులకు ఎటువంటి భంగం కలగకుండా ఆ మొత్తాన్ని స్వీకరిస్తున్నట్లు బ్యాంకు స్పష్టం చేయాలి.వారసత్వ హక్కులు:బ్యాంకు నుండి డబ్బును క్లెయిమ్ చేయడానికి ఏ పత్రాలు అవసరం? సాధారణంగా మరణించిన ఖాతాదారుని మరణ ధృవీకరణ పత్రం, క్లెయిమ్ చేసేవారి గుర్తింపు, చిరునామా రుజువు, బ్యాంకు క్లెయిమ్ ఫారం, చట్టబద్ధమైన వారసుని రుజువు అవసరం. అవసరాన్ని బట్టి, బ్యాంకు వారసత్వ ధృవీకరణ పత్రం, కుటుంబ సభ్యుల గురించిన సమాచారం, మరణ ధృవీకరణ పత్రం లేదా నష్టపరిహార పత్రం అడగవచ్చు. అయితే, ఈ పత్రాలన్నీ ప్రతి సందర్భంలోనూ తప్పనిసరి కాదు.మరణ ధృవీకరణ పత్రంఖాతాలోని



మొత్తం బ్యాంకు విధానాలు, వారసుల మధ్య వివాదాలు మరియు వీలునామాలను బట్టి అవసరమైన పత్రాలు మారవచ్చు. నామినేట్ చేయని ఖాతాల క్లెయిమ్‌ల విషయంలో వారసులను అనవసరంగా వేధించవద్దని, సరైన విధానం ప్రకారం చెల్లింపులు చేయాలని రిజర్వ్ బ్యాంక్, బ్యాంకులను ఆదేశించింది. అందువల్ల, ముందుగా సంబంధిత బ్యాంకు శాఖను సందర్శించి, అవసరమైన పత్రాల ఖచ్చితమైన జాబితాను పొందడం ఎల్లప్పుడూ మంచిది.

గ్యాస్ బిల్లు పెరగనుందా? పీఎన్‌జీలో హైడ్రోజన్.. కేంద్రం కొత్త ప్రతిపాదన ఏంటి?




దేశంలో పెట్రోల్‌లో ఇథనాల్‌ను కలిపే ప్రయోగాన్ని అమలు చేశారు. అదే సమయంలో వంటగ్యాస్‌లో మార్పు తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. గల్ఫ్ యుద్ధ సంక్షోభాన్ని అధిగమించడానికి ప్రభుత్వం ఒక పెద్ద అడుగు వేయాలని యోచిస్తోంది. దీనికి అనుగుణంగా, స్వచ్ఛమైన ఇంధనం కోసం దేశీయ పైప్‌లైన్ గ్యాస్ (పీఎన్‌జీ)లో 5 శాతం వరకు హైడ్రోజన్ గ్యాస్‌ను చేర్చడానికి పెట్రోలియం, సహజ వాయు నియంత్రణ బోర్డు (పీఎన్‌జీఆర్‌బీ) ఒక కొత్త ముసాయిదాను సిద్ధం చేసింది.

ఈ ప్రతిపాదనలో ఏముంది? భారతదేశం ఇంధనం, సహజ వాయువు కోసం దిగుమతులపై ఆధారపడి ఉంది. దిగుమతులపై దేశ ఆధారపడటాన్ని తగ్గించడానికి, స్వచ్ఛమైన ఇంధనం కోసం ప్రభుత్వం ఒక కొత్త ప్రయోగాన్ని ప్రయత్నించాలనుకుంటోంది. పిఎన్‌జిఆర్‌బి (గ్రీ+=దీ) కొత్త ముసాయిదా ప్రకారం, దేశీయ పైప్‌లైన్ గ్యాస్‌లో సహజ వాయువుతో గరిష్టంగా 5 శాతం హైడ్రోజన్‌ను కలపవచ్చు. ఈ ముసాయిదాపై నవంబర్ 11 వరకు సూచనలు, అభ్యంతరాలను ఆహ్వానించారు.గ్యాస్ బిల్లు తగ్గుతుందా?సహజ వాయువుతో పోలిస్తే హరిత హైడ్రోజన్ ధర ఎక్కువ. అందువల్ల ఈ ప్రతిపాదన ప్రకారం గ్యాస్ కంపెనీలపై అదనపు భారం పెరగవచ్చు. ఒకవేళ కంపెనీలు ఈ భారాన్ని వినియోగదారులపై మోపితే, రాబోయే రోజుల్లో పీఎన్‌జీ దేశీయ గ్యాస్ బిల్లు పెరుగుతుంది. ద్రవ్యోల్బణం తీవ్ర ప్రభావాన్ని వినియోగదారులే భరించాల్సి ఉంటుంది. ఇది ఇంకా ముసాయిదా దశలోనే ఉంది. కానీ దీనిని అమలు చేయాలని నిర్ణయిస్తే, అది ఎంతవరకు ఆచరణ సాధ్యమవుతుందనేది ప్రశ్న. ఇథనాల్‌ను అధికంగా వాడటంపై పౌరుల ఆగ్రహాన్ని ప్రభుత్వం ఇప్పటికే చవిచూసినప్పటికీ, మరో విషాన్ని ఎందుకు పరీక్షిస్తోందని ప్రశ్న తలెత్తుతోంది.భద్రతా, సాంకేతిక సవాళ్లు ఏమిటి?

హైడ్రోజన్ అత్యంత మండే స్వభావం గల వాయువు. అందువల్ల దీనిని గృహ అవసరాలకు ఉపయోగించేటప్పుడు అత్యంత జాగ్రత్త అవసరం. గ్రీ+ నెట్‌వర్క్‌లోని పైపులు, పరికరాలు, పీడన నియంత్రణ వ్యవస్థలు ఈ కొత్త మార్పును తట్టుకోగలవా? ఇది కూడా ఒక పెద్ద ప్రశ్న. ఈ ప్రతిపాదన ఆమోదం పొందిన తర్వాత, దీనిని వాస్తవంగా అమలు చేయడానికి రెండు నుండి మూడు సంవత్సరాలు పట్టే అవకాశం ఉంది.

రెండు మూడు సినిమాలతో కనిపించకుండా మాయం అయ్యింది.



తెలుగు సినీ పరిశ్రమలో కొంతమంది నటీనటులు తమ అందం, అభినయంతో ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటారు. అయితే వరుసగా సినిమాలు చేసినప్పటికీ, కొంతకాలం తర్వాత వెండితెరకు దూరమవుతుంటారు. అలాంటి నటీమణుల్లో ఒకరు సలోని. ఒకప్పుడు తెలుగు ప్రేక్షకులను తన అందంతో, నటనతో ఆకట్టుకున్న ఈ భామ.. ముఖ్యంగా సునీల్ హీరోగా నటించిన మర్యాద రామన్న సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. అప్పట్లో ఆమెను చూసిన ప్రేక్షకులు ఇప్పుడు ఆమె ఎలా ఉందో తెలుసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు. కమెడియన్‌గా తెలుగు ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించిన సునీల్.. ఆ తర్వాత హీరోగా మారి తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ఆయన హీరోగా నటించిన అందాల రాముడు మంచి గుర్తింపు తెచ్చిపెట్టగా, దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కించిన మర్యాద రామన్న ఆయన కెరీర్‌లో మరో కీలక చిత్రంగా నిలిచింది. 2010లో విడుదలైన ఈ సినిమా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. సాధారణ కథకు భిన్నమైన నేపథ్యం, ఆసక్తికరమైన కథనం, కామెడీతో పాటు ఉత్కంఠను కలగలిపిన తీరు ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కమెడియన్‌గా తెలుగు ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించిన సునీల్.. ఆ తర్వాత హీరోగా మారి తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ఆయన హీరోగా నటించిన అందాల రాముడు మంచి గుర్తింపు తెచ్చిపెట్టగా, దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కించిన మర్యాద రామన్న ఆయన కెరీర్‌లో మరో కీలక చిత్రంగా నిలిచింది. 2010లో విడుదలైన ఈ సినిమా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. సాధారణ కథకు భిన్నమైన నేపథ్యం, ఆసక్తికరమైన కథనం, కామెడీతో పాటు ఉత్కంఠను కలగలిపిన తీరు ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా

ఎలాంటి డైట్ లేదు.. ఇంత ఫిట్‌గా ఉండటానికి కారణం అదే



బాలనటిగా సినీరంగ ప్రవేశం చేసి, ఆ తర్వాత సౌత్ ఇండియన్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న అందాల తార హన్సిక మోత్వానీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అప్పట్లో 'శాకా లకా బూమ్ బూమ్' సీరియల్ తో పాటు తెలుగు, తమిళ చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన హన్సిక, ప్రస్తుతం 34 ఏళ్ల వయసులోనూ అంతే అందంగా, ఫిట్‌గా కనిపిస్తూ అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. అయితే ఆమె అంత ఫిట్‌గా ఉండటానికి ఎలాంటి కఠినమైన డైట్ లేదా వర్కౌట్లు ఫాలో అవుతుందనే విషయంపై తాజాగా ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.సాధారణంగా నటీమణులు అంటే కఠినమైన డైట్ చార్ట్, గంటల తరబడి జిమ్‌లో కసరత్తులు చేస్తుంటారని భావిస్తారు. కానీ హన్సిక మోత్వానీ మాత్రం తాను ఎలాంటి స్ట్రిక్ట్ డైట్ ఫాలో కానని స్పష్టం చేశారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తన ఫిట్‌నెస్ రహస్యాన్ని పంచుకుంటూ.. తాను ఫిట్‌గా ఉండటానికి ప్రధానంగా 'పిలేట్స్' వర్కౌట్ ఎక్కువగా చేస్తానని తెలిపారు. శరీరాన్ని వంచడం, ఫ్లెక్సిబిలిటీ పెంచుకోవడం , కోర్ స్ట్రెంత్ కోసం పిలేట్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నారు.సాధారణంగా నటీమణులు అంటే కఠినమైన డైట్ చార్ట్, గంటల తరబడి జిమ్‌లో కసరత్తులు చేస్తుంటారని భావిస్తారు. కానీ హన్సిక మోత్వానీ మాత్రం తాను ఎలాంటి స్ట్రిక్ట్ డైట్ ఫాలో కానని స్పష్టం చేశారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తన ఫిట్‌నెస్ రహస్యాన్ని పంచుకుంటూ.. తాను ఫిట్‌గా ఉండటానికి ప్రధానంగా 'పిలేట్స్' వర్కౌట్ ఎక్కువగా చేస్తానని తెలిపారు. శరీరాన్ని వంచడం, ఫ్లెక్సిబిలిటీ పెంచుకోవడం , కోర్ స్ట్రెంత్ కోసం పిలేట్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నారు.సాంప్రదాయకంగా జిమ్‌లో చేసే హెవీ వెయిట్ లిఫ్టింగ్ కంటే తన సొంత శరీర బరువుతో చేసే వర్కౌట్లకే హన్సిక ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. ఉదయాన్నే నిద్రలేచి జిమ్‌కి జాగింగ్ చేస్తూ వెళ్లడం ఆమె దినచర్యలో భాగం. జిమ్‌లో బరువులు ఎత్తడం తనకు బోర్ కొడుతుందని, అందుకే బాడీ వెయిట్ ఎక్సర్‌సైజెస్‌తో పాటు స్విమ్మింగ్, సైక్లింగ్, యోగా వంటి వాటిని తన రొటీన్‌లో చేర్చుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా యోగా చేయడం వల్ల మనసు ప్రశాంతంగా ఉండటంతో పాటు ఒత్తిడి దూరమవుతుందని ఆమె వెల్లడించారు.

అమ్మాయి, అబ్బాయి ఎవరైనా సరే నచ్చితే పెళ్లి చేసుకుంటా.



తెలుగు ప్రేక్షకులకు నటి స్నిగ్ధ నయని గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. తనదైన నటనతో, విభిన్నమైన హావభావాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఆమె.. సినిమాల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. ముఖ్యంగా ప్యాంట్, షర్ట్ వేసుకొని మగరాయుడిలా కనిపిస్తూ తనదైన శైలిలో నటించి మెప్పించారు. అయితే ఇటీవల ఆమెకు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అందులో ఆమె ఓ అమ్మాయిని పెళ్లి చేసుకున్నట్లుగా కనిపించడంతో నెటిజన్లు రకరకాలుగా చర్చించుకున్నారు. తాజాగా ఈ వీడియోపై స్నిగ్ధ స్పందిస్తూ అసలు విషయం వెల్లడించారు. స్నిగ్ధ నయని అలా మొదలైంది సినిమాతో తన సినీ ప్రయాణాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత మేం వయసుకు వచ్చాం, దమ్ము, ప్రేమ ఇష్క్ కాదల్, 'చందమామ కథలు', 'టైగర్', 'కళ్యాణ వైభోగమే, ఓ బేబీ వంటి చిత్రాల్లో నటించి తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యారు. తనకు వచ్చిన పాత్రల్లో ప్రత్యేకత చూపిస్తూ మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. ప్రస్తుతం సినిమాల్లో పెద్దగా కనిపించకపోయినా, సింగర్‌గా పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.ఇటీవల స్నిగ్ధ నయని ఓ అమ్మాయిని పెళ్లి చేసుకున్నట్లుగా ఉన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో ఆమె నిజంగానే పెళ్లి చేసుకున్నారా? అంటూ చాలామంది ప్రశ్నలు లేవనెత్తారు. ఈ నేపథ్యంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె, ఆ వీడియో వెనుక ఉన్న అసలు విషయాన్ని వివరించారు. చిన్న చిన్న గొడవలకే ప్రేమలో ఉన్నవారు విడిపోతున్నారని, అలా చేయకుండా మంచి

జైలర్ 2 బాక్సాఫీస్ సునామీ.. రజినీకాంత్ తొలి రోజు కలెక్షన్స్ రికార్డులు బద్దలు..



సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా తెరకెక్కిన సంచలన విజయం సాధించిన 'జైలర్' చిత్రానికి సీక్వెల్‌గా వచ్చిన లేటెస్ట్ మూవీ 'జైలర్ 2' (జ్ఞిఅశ్రీవతీ 2). ముందు నుంచి ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంపై టాలీవుడ్, కోలీవుడ్ వర్గాల్లో విపరీతమైన క్రేజ్ ఉంది. ఈ క్రమంలో అక్టోబర్ 15న ఈ చిత్రం అడియన్స్ ముందుకు వచ్చింది. తాజాగా ఈ సినిమా మొదటి రోజు బాక్సాఫీస్ కలెక్షన్లకు సంబంధించిన అంచనాలు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. రజినీకాంత్ నటనతో బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించిన లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలోని 'కూలీ' చిత్రం తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ. 151 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి అప్పట్లో సరికొత్త రికార్డు సృష్టించింది. అయితే, ఇప్పుడు 'జైలర్ 2' సినిమా ఆ రికార్డును అధిగమించింది. మొదటి భాగం ఇచ్చిన హైప్ కారణంగా, సీక్వెల్‌పై అంచనాలు తారాస్థాయికి చేరాయి.మొదటి భాగంలో టైగర్ ముత్తువేల్ పాండియన్ పాత్రలో రజినీకాంత్ చూపించిన మాస్ యాక్షన్ , అనిరుధ్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ సినిమాను వేరే లెవెల్‌కు తీసుకెళ్లాయి. ఇప్పుడు 'జైలర్ 2' చిత్రంలో మరింత పవర్‌ఫుల్ యాక్షన్ ఎపిసోడ్స్, హై-వోల్టేజ్ డ్రామా ఉండనున్నట్లు తెలుస్తోంది. సినిమా విడుదలైన మొదటి రోజే వంద కోట్ల క్లబ్‌లో చేరడంతో పాటు, ప్రీ-సేల్స్ ద్వారా సరికొత్త సంచలనాలు సృష్టించడానికి ఈ చిత్రం సిద్ధమవుతోంది.
నివేదికల ప్రకారం ఈ సినిమా తొలిరోజే రూ. 100 కోట్లకు పైగా వసూలు చేస్తుందని సినీ పరిశ్రమ నిపుణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమాతో బాక్సాఫీస్ వద్ద రజినీకాంత్ మరోసారి తన స్టామినా ఏంటో నిరూపించనున్నారు.ఈ వసూళ్లపై క్లారిటీ రావాలంటే నిర్మాణ సంస్థ అయిన సన్ పిక్చర్స్ చేసిన ప్రకటనలోనే ఉంది. రజినీకాంత్ గత చిత్రం 'కూలీ'ని కూడా సన్ పిక్చర్స్ నిర్మించిందన్నది గమనార్హం.

నవరసాలు పండిస్తున్న ఆ కంటెస్టెంట్.



అంచనాలకు తగ్గట్టుగానే బిగ్ బాస్ తెలుగు సీజన్ 10 రసవత్తరంగా, ఆసక్తికరంగా సాగుతోంది. సెప్టెంబర్ 07న ప్రారంభమైన ఈ రియాలిటీ షో ఇప్పటికే సక్సెస్ ఫుల్ గా ఐదు వారాలు కంప్లీట్ చేసుకుంది. ఇక ఆరోవారం కూడా దాదాపు ఎండింగ్ కు వచ్చేసింది. ఇక మొదటి వారంలో చైత్ర, చరణ్ ఎలిమినేట్ అయ్యారు. అయితే వీరిలో చరణ్ మళ్లీ రీఎంట్రీ ఇచ్చాడు. రెండో వారంలో కృష్ణుడు బిగ్ బాస్ హౌస్ నుంచి బయటకు వచ్చేశారను. మూడవ వారం ఎలిమినేషన్ లేకపోయినా వైల్డ్ కార్డు ద్వారా అదే వారం హౌస్ లోకి అడుగుపెట్టిన మిథిలేష్ రెడ్డి బిగ్ బాస్ ఇచ్చిన రూ. 15 లక్షల క్యాష్ ప్రైజ్ తీసుకొని బయటకు వెళ్లిపోయాడు. ఇక నాలుగవ వారం సృష్టి ఎలిమినేట్ కాగా, ఐదవ వారం చరణ్, అపూర్వ ఇద్దరూ ఎలిమినేట్ అయ్యి బయటకు వెళ్లిపోయారు. ఇక ఆరోవారం ఎలిమినేట్ అవుతారన్న దానిపై ఆసక్తి నెలకొంది. మరోవైపు బిగ్ బాస్ టాప్- 5 కంటెస్టెంట్స్ ఎవరు? కప్పు ఎవరు గెలుస్తారు? అన్న విషయాలపై చాలా మంది తమ అభిప్రాయాలను తెలియజేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే బిగ్ బాస్ సీజన్ 2 విన్నర్ కౌశల్ మండా బిగ్ బాస్ తెలుగు సీజన్ 10 విన్నర్ ఎవరన్నదానిపై ఒక వీడియో రిలీజ్ చేశాడు.
ఈ వీడియోలో మాట్లాడిన కౌశల్ ఇప్పుడే బిగ్ బాస్ తెలుగు సీజన్ 110 విన్నర్ ఎవరో గెస్ చేయడం చాలా కష్టతరమైన విషయం అని తెలిపారు. ఎందుకంటే ఆడియన్స్ ఎప్పుడు ఎవరికీ ఎలా కనెక్ట్ అవుతారో ఎవరికి తెలియదని తెలిపారు. అయితే మనం ఏదైనా ఒక వీడియో చేస్తే ఆ వీడియో కింద వచ్చే కామెంట్ల ద్వారా మాత్రం మనం టాప్ ఫైవ్ కంటెస్టెంట్లను గెస్ చేయవచ్చని కౌశల్ అంచనా వేశాడు. ఇటీవల తాను పెట్టిన ఒక వీడియో కింద దాదాపు ఒక వెయ్యి వరకు త్రిగుణ్, రోహిత్ గురించే కామెంట్లు వచ్చాయని రోహిత్ వెల్లడించాడు. 'నా అభిప్రాయం ప్రకారం టాప్ 5 కంటెస్టెంట్లుగా త్రిగుణ్, రోహిత్ ఉంటారు. హౌస్ లో కంటెస్టెంట్ గా కొనసాగుతున్న త్రిగుణ్ ప్రస్తుతం నవరసాలు పండిస్తూ తనదైన శైలిలోనే దూసుకుపోతున్నాడు. ఇక కామన్ మ్యాన్ క్యాటగిరిలో భాగంగా హౌస్ లోకి అడుగు పెట్టిన రోహిత్ కూడా టాప్ 5 కంటెస్టెంట్లలో ఒకరుగా ఉంటాడు. అయితే రోహిత్ ఇటీవల ఓ లవ్ ట్రాక్ కారణంగా కాస్త లవ్ లో ఎక్కువగా ఇన్వాల్వ్ అయ్యారేమోననిపిస్తోంది. తన సోషల్ లైఫ్ ని కాస్త బ్యాలెన్స్ చేసుకొని గేమ్ మీద కాన్సన్ట్రేషన్ చేస్తే రోహిత్ టాప్ ఫైవ్ లో కచ్చితంగా ఉంటాడు.

అప్పట్లో ఊపేసింది.. ఇప్పుడు కనిపించకుండా మాయం అయ్యింది



తెలుగు సినీ పరిశ్రమలో కొందరు హీరోయిన్లు తక్కువ సినిమాలే చేసినా ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటారు. అందం, అభినయంతో పాటు తెరపై తమదైన ముద్ర వేస్తారు. అలాంటి నటీమణుల్లో ఒకరు కామ్నా జెర్మలానీ. ఒకప్పుడు టాలీవుడ్‌లో వరుస అవకాశాలతో సందడి చేసిన ఈ బ్యూటీ.. గోపీచంద్ హీరోగా నటించిన 'రణం' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యారు. అయితే కొంతకాలం పాటు సినిమాల్లో కనిపించిన ఆమె.. ఆ తర్వాత అనూహ్యంగా వెండితెరకు దూరమయ్యారు. ఇంతకీ ఇప్పుడు ఆమె ఎలా ఉన్నారు? ఏం చేస్తున్నారు? గోపీచంద్ కెరీర్‌లో యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్న చిత్రాల్లో 'రణం' ఒకటి. అమ్మ రాజశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇందులో గోపీచంద్ సరసన కామ్నా జెర్మలానీ హీరోయిన్‌గా నటించారు. తన అందం, నటనతో ప్రేక్షకులను ఆకర్షించిన ఆమెకు ఈ చిత్రం మంచి గుర్తింపును తీసుకొచ్చింది. ఈ సినిమా తర్వాత కామ్నా పేరు టాలీవుడ్‌లో బాగానే వినిపించింది. అయితే 'రణం' మాత్రమే కాకుండా ఇతర తెలుగు సినిమాల్లోనూ ఆమె నటించారు. అల్లరి నరేష్‌తో కలిసి 'బెండపప్పారావు ఆర్.ఎం.పి.' సినిమాలోనూ కనిపించారు. గోపీచంద్ కెరీర్‌లో యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్న చిత్రాల్లో 'రణం' ఒకటి. అమ్మ రాజశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters , rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.